S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సంపుటి: 18 | సంచిక: 362 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 21 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



సమయం

విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131


## భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు






హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు

ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు

వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే

నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు

ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్

అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు.

## విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు



అదే మనకు అతిపెద్ద శత్రువు

ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది

ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం

ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోదీ పరోక్ష హెచ్చరిక




"మాచర్లకు అసలైన స్వాతంత్ర్యం వచ్చింది... ఇక్కడి ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం శాశ్వతంగా ఉండాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో నిర్వహించిన 'ప్రజావేదిక' సభలో ఆయన ప్రసంగిస్తూ, ఈ ప్రాంతంలో గతంలో జరిగిన అరాచకాలపై తీవ్రంగా స్పందించారు. రౌడీయిజం, విధ్వంసాలకు పాల్పడితే ఇకపై చూస్తూ ఊరుకోబోమని, అలాంటి వారి ప్రవర్తన మార్చుకోకపోతే ప్రజలు క్షమించరని ఆయన గట్టిగా హెచ్చరించారు.

## రౌడీయిజం చేస్తామంటే ఊరుకోను

చెత్తపన్ను తొలగించమే కాదు.. రాజకీయాల్లో చెత్తను తొలగిస్తా



మాచర్లలో అరాచకాలను సహించబోమని గట్టి హెచ్చరిక

పల్నాడు జీవనాడి వరికెపుడిశెల ప్రాజెక్టు పూర్తికి హామీ

మాచర్ల మున్సిపాలిటీకి రూ. 50 కోట్ల అదనపు నిధులు

మాచర్లలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు నిర్ణయం

2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి

మాచర్లలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**పల్నాడు:** రౌడీయిజం చేసినా.. విధ్వంసం చేసినా.. చూస్తూ ఊరుకోను అని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో అందరూ సంతోషంగా ఉన్నారని, ఇది శాశ్వతం కావాలని అన్నారు. మాచర్లలో చాలా మంది అరాచకాలు చేశారని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాచర్లలో సిఎం మీడియాతో మాట్లాడుతూ..మీ పరిసరాల్లోని చెత్తనే కాదు.. రాజకీయ చెత్తనూ తొలగించాలని, జిఎస్టి తగ్గింపుతో ముందే దసరా, దీపావళి

మిగతా 5 లో

### ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50 వేల ఆర్థిక సాయం

ధరల పతనంతో నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకే ఈ నిర్ణయం

రాష్ట్రవ్యాప్తంగా 45 వేల ఎకరాల్లో సాగు చేసే రైతులకు ప్రయోజనం

పంట అమ్మకంతో సంబంధం లేకుండా ఈ-పంట ఆధారంగా చెల్లింపులు

రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్ముతాం: సీఎం చంద్రబాబు



## తెలంగాణ మహిళలకు ఆర్థిక భరోసా

కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం

వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు

మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్:** మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో

మిగతా 2 లో

## వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం



అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం

తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం

కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు

02



## యువత ఆకాంక్షలు విస్మరిస్తే తస్మాత్ జాగ్రత్త

ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక

యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు.

03

## ఓట్ల చోరీకి.. బోగస్ ఓట్లకు తేడా తెలియదు

శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య

రాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు

రేవంత్‌కు కిషన్‌రెడ్డి ఫోబియా పట్టుకుందని ఎద్దేవా



రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు.

03



## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

కొత్త పార్టీపైనా ఇప్పుడే నిర్ణయం తీసుకోలే

ఇరిగేషన్‌పై గతంలోనే కేటీఆర్‌ను హెచ్చరించా

ఆల్మట్టిపై సీఎం రేవంత్ పెదవి విప్పాల్సిందే

రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే

మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

03

21-09-25 Samayam_Layout 1 9/21/2025 3:13 AM Page 2



# చీఫ్ జస్టిస్‌తో సీఎం రేవంత్ భేటీ

**కోర్టు భవనాలు, మౌలిక వసతులపై చర్చ**



**హైదరాబాద్,సెప్టెంబర్20 :** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యారు. ఎసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

# వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం

**అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం**

**తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం**

**కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు**



**హైదరాబాద్,సెప్టెంబర్20 :** హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించ నుందన్నారు. సచివాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు. . ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమి-టె-న్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని శ్రీధర్‌బాబు అన్నారు.ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందన్నారు. దౌత్యపరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉ ద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. . దేశంలోని రాష్ట్రాలతో సంబంధాల్లోనూ మోదీ సర్కారు పూర్తిగా విఫలమైంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల విషయంలో ప్రధాని మోదీ వైఖరి సరిగా లేదు.అమెరికాలోని టెక్ కంపెనీలు కూడా ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై కేంద్రం నుంచి దౌత్య చర్యలు లేవన్నారు.

# 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 :** రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుండి భారత్‌కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు అనుమానం వ్యక్తం చేసి తనిఖీలు నిర్వహించారు. చెక్‌ఇన్ లగేజీని పరిశీలించగా 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు- గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడింది. ఇలా మొత్తంగా 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. ఈ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు 12 కోట్లు- విలువ ఉంటు-ందని అధికారులు అంచనా వేస్తున్నారు. మహిళా ప్రయాణికురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు, మత్తుపదార్థాల అక్రమ రవాణాకు సంబంధించి కేసు నమోదు చేశారు.

# వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20 :** హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ సంతకం చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.

# దాడుల్లో అక్రమ మద్యం పట్టివేత

**దాదాపు 22లక్షల విలువైన 449 మద్యం బాటిళ్ల స్వాధీనం**

**హైదరాబాద్,సెప్టెంబర్20 :** దసరా పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా మద్యం అక్రమ రవాణాపై ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. దాడుల్లో దాదాపు 22లక్షల విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేక తనిఖీల్లో రంగారెడ్డి, హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో పెద్దఎత్తున నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 585 బాటిళ్లు స్వాధీనం చేసుకోగా, వాటి విలువ సుమారు రూ.21.80 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. రంగారెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ వద్ద వాహనాల తనిఖీల్లో గోవా, ఢిల్లీ, హరియాణా నుంచి మద్యం తీసుకువస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒక్కొక్కరు 10 నుంచి 15 బాటిళ్లను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు- గుర్తించారు. ఈ తనీఖీలో 449 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ డీటీఎఫ్ అధికారులు ధూల్‌పేట్‌లోని ఓ ఇంటిపై దాడి చేసి 72 సీసాలు పట్టు-కున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు జరిపి 47 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నాంపల్లి పిస్తా హౌజ్ ప్రాంతంలో దాడి చేసి 136 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.6.80 లక్షలు ఉన్నట్లు- అధికారులు తెలిపారు. అక్రమ రవాణా వల్ల తెలంగాణ ఎక్సైజ్ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని, దసరా వరకు ప్రత్యేక దాడులు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.

# పూల పండగ

**నేటి నుంచి బతుకమ్మ సంబరాలు**

**తెలంగాణ పల్లెల్లో సందడేసందడి**

**రేపటి నుంచి దసరా శరన్నవరాత్రులు**



**నిజామాబాద్ :** మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారసత్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం,నీరు,గాలి, నిప్పు, భూమిలనుపంచభూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉంది. ప్రకృతి ఆరాధన అన్నది భారతీయ సంస్కృతితో పెనవేసుకుని ఉంది. పుట్టలను,చెట్లను, పూలను పూజించే గొప్పతనం మనది. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేదికలు ఇవి. ఆదివారం నుంచి బతుకమ్మ ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు, నవరాత్రుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆదిశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు. ఈ తొమ్మిది రోజుల్లో- మొదటి, రెండో రోజుల్లో బొడ్డెమ్మగా, మూడో రోజు లక్ష్మీదేవిగా, నాలుగో రోజు గౌరమ్మగా ఆరాధిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మగా, ఆరో రోజు అలిగిన బతుకమ్మగా, ఏడో రోజు చకినాల బతుకమ్మగా, ఎనిమిదో రోజు దుర్గమ్మగా, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆరాధించడం సంప్రదాయం. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించడానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. ప్రకృతి నుంచి ఆవిష్కృతమైన పూల పుంత బతుకమ్మ. జలాల్లో సమ్మిళితమై, చివరికి ఆ ప్రకృతిలోనే మమేకమవుతుంది. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. నవరాత్రుల్లో చేసే చక్రార్చనకు మరో రూపమే బతుకమ్మ ఆరాధన. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తుల సమ్మేళన రూపం ఆమె. 'ప్రకృతిని పూజించండి, పరిరక్షించండి. ఆ ప్రకృతే మిమ్మల్ని రక్షిస్తుంది' అనే సామాజిక ఆత్మీయ సందేశాన్ని బతుకమ్మ అందిస్తుంది.

## శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 :** తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకూ తొమ్మిది రోజుల పాటు- ఆట పాటలతో అందరూ వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం రేవంత్‌రెడ్డి ప్రార్థించారు తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని, పూలను దేవతగా కొలిచేదే బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని తెలిపారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాలో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు.

## తెలంగాణ సాంస్కృతిక జీవనానికి ప్రతీక బతుకమ్మ

**బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు**

తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలిపారు. ఆదివారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటు-తున్నదనీ అన్నారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాల్లో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటు-ందని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో, నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసుకున్నారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, తెలంగాణ మహిళల ప్రత్యేక పండుగగా గుర్తించి కానుకగా బతుకమ్మ చీరలు అందజేసామని అన్నారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను కెసిఆర్ ప్రార్థించారు.

# తెలంగాణ మహిళలకు ఆర్థిక భరోసా

మొదటి పేజీ తరువాయి



కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు- చెల్లించిందని, 96 లక్షల కుటు-ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు- చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం

రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ - ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీ-న్లు, సోలార్ ప్లాంట్లు- ఏర్పాటు- చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 35 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ద్వారానే నడుస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా.. ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులుగా చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్‌లు కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నారు. దీంతో వారికి ఏటా 30 కోట్ల ఆదాయం వస్తోంది. మహిళా సంఘ సభ్యుల కోసం 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా కల్పించాం. ఇప్పటి వరకు 40 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించాం అని వివరించారు. బీఆర్ఎస్ మహిళలతో దుర్మార్గంగా వ్యవహరించింది. మహిళల 1,800 కోట్ల పొదుపు డబ్బులను కూడా మింగేసింది. నాసిరకం బతుకమ్మ చీరలు ఇచ్చి మహిళలను అవమానపరిచిందన్నారు. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం పై తప్పుడు వీడియోలు సృష్టించి మోసం చేయాలని చూస్తోంది. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తోంది. మహిళలు ఇకపై మోసపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి మహిళా సంఘం ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా నిలబెడతాం. మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది, దేశం బలంగా ఉంటుంది. కాబట్టి మహిళలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని సీతక్క అన్నారు.

21-09-25 Samayam_Layout 1 9/21/2025 3:13 AM Page 3



# యువత ఆకాంక్షలు విస్మరిస్తే తస్మాత్ జాగ్రత్త

**ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక**




**హైదరాబాద్,సెప్టెంబర్20 :** యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్–మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీ–పడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు.. అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.

## రహదారి భద్రత పేరిట ప్రజలపై భారమా

**వాహనాలు కొంటే పన్ను వేయడమా**

**రేవంత్ సర్కార్ తీరుపై మండిపడ్డ కెటిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్20 :** పెరిగిపోతున్న ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలిస్తే వాటిని అమలు చేయాల్సింది పోయి, వాహన కొనుగోలుదారులపై భారం మోపడం దారుణమని కెటిఆర్ మండిపడ్డారు. ఇది ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి రోడ్ సేఫ్టీకి నిధులు కేటాయించి భద్రతా ప్రమాణాలను పెంచకుండా ఇలా అమాయక ప్రజలపై భారం మోపడం అత్యంత దారుణం అని కేటీ–ఆర్ మండిపడ్డారు. హైడ్రా వంటి దిక్కుమాలిన విధానాలతో ప్రభుత్వ ఆదాయాలకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటు–ను పూడ్చలేక సామాన్య ప్రజలపై విరుచుకుపడటం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి భద్రతా సెస్ పేరిట ఒక్కో కొత్త వాహనం కొనుగోలుపై ఏకంగా రెండు నుంచి పదివేల వరకూ అదనపు భారం వేయడం పేద, మధ్యతరగతికి చెందిన ప్రజానీకాన్ని దగా చేయడమే అని నిప్పులు చెరిగారు. రెండేళ్లు కావస్తున్నా ఇవ్వాల్సిన గ్యారెంటీ–లను గాలికొదిలేసి, చివరికి ప్రజల నుంచే ముక్కుపిండి రూ.270 కోట్లు–వసూలు చేసే కుట్రచేస్తే కాంగ్రెస్ సర్కారును ప్రజలు క్షమించరు. పైసా పైసా కూడబెట్టు–కుని, అప్పు చేసి మరీ వాహనం కొనుగోలు చేసే వారి జేబులు కొట్టే ఇలాంటి పన్నాగాలకు కాంగ్రెస్ సర్కారు ఇకనైనా స్వస్తి పలకాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ట్రంప్‌తో దోస్తీ చేసి సాధించిందేమిటి

**వీసా రుసుముల పిడుగుపై ఓవైసీ విమర్శలు**

**హైదరాబాద్ :** హెచ్–1బి వీసాలకు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ శనివారంనాడు స్పందించారు. ట్రంప్ ప్రభుత్వ హెచ్–1బి వీసా సిస్టమ్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని, ముఖ్యంగా లబ్ధిదారులు గణనీయంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం ఉంటుందని సామాజిక మాధ్యమం ట్రంప్‌కు వ్యతిరేకంగా నేను ఫిర్యాదు చేయడం లేదు. ఆయన ఏం చేయాలనుకున్నారో అది చేశారు. నేను ప్రభుత్వాన్నే ప్రశ్నించదలచుకున్నాను. హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో మీరు సాధించినదేమిటి? మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద ఎన్ఐఆర్‌లందరినీ రప్పించి మీరు సాధించినదేమిటని ప్రశ్నించారు.

## కొత్త వీసా నిబంధనలతో ఇబ్బందులే

**అయినా అధ్యయనం చేస్తున్నాం: విదేశాంగశాఖ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్20 :** హెచ్–1బీ వీసాకు సంబంధించి అమెరికా కొత్త నిబంధనలపై భారత్ స్పందించింది. ఇది ఇరు దేశాల్లో సంస్థలను ప్రభావితం చేయడంతోపాటు– ఎన్నో కుటుంబాలకు ఇబ్బందికర అంశమని పేర్కొంది. కొత్త వీసా నిబంధనలతో తలెత్తే ఇబ్బందిని అమెరికా గుర్తిస్తుందని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది.వీటి పరిణామాలను సంబంధిత భారత సంస్థలు సహా భాగస్వామ్య పక్షాలన్నీ అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఇప్పటికే ప్రాథమిక విశ్లేషణల ఆధారంగా కొన్ని ఊహాగానాలపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాయని భారత విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆవిష్కరణలు, సృజనాత్మకత వంటి అంశాల్లో రెండు దేశాల్లోని సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని భారత్ పేర్కొంది. నిపుణుల రాకపోకల వల్ల సాంకేతిక, ఆవిష్కరణలు, పోటీతత్వం, ఆర్థిక వృద్ధితోపాటు– సంపద సృష్టితో ఇరు దేశాలు పరస్పర లబ్ధి పొందాయని తెలిపింది. అయితే, ప్రస్తుతం అమెరికా నిర్ణయంతో ఎన్నో కుటుంబాలకు ఇబ్బందులు ఎదు–రయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇరుదేశాల ప్రజలతో ముడిపడిన అంశంపై జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని, సున్నిత అంశాలపై విధాన నిర్ణేతలు ఆచితూచి అడుగులు వేయాలని సూచించింది.

## గవర్నర్ బతుకమ్మ శుభాకాంక్షలు

**హైదరాబాద్,సెప్టెంబర్20:** బతుకమ్మ పండగ నేపథ్యంలో ఆడబిడ్డలందరికీ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ శుభాకాంక్షలు తెలిపారు. గౌరీమాత అందరికీ ఆయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని బతుకమ్మను భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రార్థించారు. ప్రజలకు పూల పండగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రపంచ సంస్కృతీ, సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తుచేసుకున్నారు.

## కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎం అన్నారు

**అలా అన్నవారే విచారణ చేటపట్టం లేదు**

**సిబిఐకి అప్పగించినా పట్టింపు లేని కేంద్రం**

**మరోమారు విమర్శలు గుప్పించిన మధుయాష్కీ**



**హైదరాబాద్,సెప్టెంబర్20 :** కాళేశ్వరంపై కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ మరోమారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబానికి 'ఏటీఎం'గా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభివర్ణించారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా ఇప్పటికీ విచారణ ప్రారంభం కాలేదని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ఉన్న చోట సీబీఐ, ఈడీలు వచ్చేవి. కానీ ఇక్కడ కేసీఆర్‌పై అసెంబ్లీలో విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు ముందుకు రావడం లేదని మధు యాష్కీ ప్రశ్నించారు. దీంతో బీజేపీ–బీఆర్ఎస్ మైత్రి బయటపడిందని ఆయన వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్ల తర్వాత కవితకు కాళేశ్వరం గుర్తుకు వచ్చిందని, జైలుకు పోయి వచ్చిన ఆమె నీతులు చెప్పడం, అవినీతిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదేళ్లు బడుగులను దోచిన కవిత... ఇప్పుడు బీసీల గురించి మాట్లాడటం ఏంటి?' అని యాష్కీ ప్రశ్నించారు. కవిత వ్యవహారం చూస్తుంటే కేసీఆర్ రచించిన నాటకం నుండి బయటకు వస్తున్నట్టు– ఉందని, కేసీఆర్ రచించిన 'కవిత'లో కవిత ఓ భాగమని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓపెన్‌గానే ఉంటారని, తప్పితే వెనకాల ఉండి చేయడం ఆయనకు అలవాటు– లేదని చెప్పారు. కవిత వెనకాల సీఎం ఉన్నాడనేది చవకబారు ప్రచారమేనని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్‌కు అనుకూలంగానే ఉంటాయని యాష్కీ ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతే ఏం చెప్పాలి అనే దానికోసం కేసీఆర్ కుటుంబం డ్రామా చేస్తుందా అని ప్రశ్నించారు. కవితపై నేరుగా ఆరోపణలు చేస్తూ, హిమాయత్‌నగర్‌లో ఉన్న విమలక్క ఆఫీస్‌ను ఖాళీ చేయించిందని, ఎక్కడా రెంట్ ఇవ్వకుండా చేసిందని ఆరోపించారు. కవితకు పోటీ–గా బతుకమ్మ పెట్టిందని కక్ష సాధించిందని, అలాంటి కవిత ఇప్పుడు బలహీన వర్గాల గురించి మాట్లాడుతుందని విమర్శించారు. ఎంపీగా ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో డబ్బులు దండుకున్నదని, 10 మందికి శిక్షణ ఇచ్చి 100 మంది డబ్బులు దోచుకుందని యాష్కీ ఆరోపించారు. రైతుల కుటు–ంబాలను ఆదుకుంటాం అని డబ్బులు వసూలు చేసి వెనకేసుకుందని, హీరో నాగార్జున లాంటి వాళ్ల నుండి కూడా డబ్బులు వసూలు చేసి రైతులకు ఇస్తా అన్నదని చెప్పారు. భవిష్యత్ రాజకీయాలపై మాట్లాడుతూ... ఎన్‌డీఏ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రాదని యాష్కీ అంచనా వేశారు. కాంగ్రెస్‌ను అడ్డుకోవడం కోసం కేసీఆర్‌ను రక్షించే కుట్రను బీజేపీ చేస్తుందని, అందుకే సీబీఐ విచారణను ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. విచారణ చేసి కూడా కేసీఆర్ నిర్దోషి అని చెప్పే ప్రయత్నం కూడా జరగొచ్చని ఆయన హెచ్చరించారు. కేటీ–ఆర్‌పై కూడా విమర్శలు గుప్పించిన యాష్కీ.. కేటీఆర్... సీఎం రమేష్‌ను కలవలేదని చెప్పలేదు. చర్చ చేయలేదని కూడా చెప్పడం లేదని అన్నారు.



## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

**కొత్త పార్టీపైనా ఇప్పుడే నిర్ణయం తీసుకోలే**

**ఇరిగేషన్‌పై గతంలోనే కేటీఆర్‌ను హెచ్చరించా**

**ఆల్మట్టిపై సీఎం రేవంత్ పెదవి విప్పాల్సిందే**

**రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే**

**మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత**

**హైదరాబాద్,సెప్టెంబర్20 :** సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు–రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా –ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నారేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వరం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమవుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరించారు.

## ఓట్ల చోరీకి.. బోగస్ ఓట్లకు తేడా తెలియదు

**శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య**

**రాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు**

**రేవంత్‌కు కిషన్‌రెడ్డి ఫోబియా పట్టుకుందని ఎద్దేవా**



**హైదరాబాద్,సెప్టెంబర్20 :** రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై రామ చందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామ చందర్ రావు మాట్లాడుతూ.. శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు– మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు– వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. 'సిబిఐ మీద మాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ ముందుంది. కఉ÷ూఆ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?' అని ప్రశ్నించారు. 'టె–ర్రరిజం, లెఫ్ట్ –టె–ర్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్ట్‌లతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగింది. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చింది. మావోయిస్ట్‌లతో చర్చలు జరపాలా వద్దా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేశారు.

## రైలు ఢీకొని పట్టాలపై నడుస్తున్న ఇద్దరు మృతి

**హైదరాబాద్,సెప్టెంబర్20 :** పట్టాలపై నడుచుకుంటూ వెళ్తున్న ముగ్గురు యువకులను రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ సిటిలోని బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో చోటు–చేసుకుంది. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారిని కార్ఖానా, మచ్చ బొల్లారం వాసులుగా గుర్తించారు. గాయపడిన మరో యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి పరిస్థితి విషమంగా ఉన్నట్లు– తెలుస్తోంది.

# భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

**హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు**
**ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు**
**వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే**
**నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు**
**ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్**



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుంది. అమెరికాలో

హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు- తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్-1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లింపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు- విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

**అదే మనకు అతిపెద్ద శత్రువు**
**విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం**
**ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక**



**గాంధీనగర్ :** హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించా లి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

## వీసా ధరలు విపరీతంగా పెంపు

**మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్ : కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా**

**న్యూఢిల్లీ :** హెచ్ -1 బి వీసా దరఖాస్తుల వార్షిక రుసుము లక్ష డాలర్లకు విధించాలనే అమెరికా నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఇది మోడీ ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని ఖర్గే అభివర్ణించారు. 'మీరందుకున్న రిటర్న్ గిఫ్ట్‌లతో భారతీయులు బాధపడుతున్నారు. మీ అబ్కి బార్ ట్రంప్ సర్కార్ ప్రభుత్వం నుండి ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్. హెచ్ 1- బి వీసా లక్ష డాలర్ల పెంపు వల్ల భారతీయ టెక్ కార్మికులను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికాలో హెచ్ -1బి వీసా హోల్డర్లలో 70 శాతం మంది భారతీయులే' అని ఖర్గే శనివారం తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత జాతీయ ప్రయోజనాలే అత్యున్నతమైనవి. బేర్ హగ్స్, హాలో నినాదాలు, మోడీ.. మోడీ అని జపించేలా చేయడం విదేశాంగ విధానం కాదు. విదేశాంగ విధానం అంటే.. మన జాతీయ ప్రయోజనాలను కాపాడడం. భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం. జ్ఞానం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం. దీనిని మన దీర్ఘకాలిక స్థితిని దెబ్బతీసే ప్రమాదం ఉన్న ఉపరితల ధైర్యసాహసాలకు తగ్గించలేము' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. పెహల్గామ్ దాడి సందర్భంగా భారత్ తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో.. భారత్ - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే ఆపినట్లు- ట్రంప్ పదేపదే చెబుతున్నారు. భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో దాదాపు పది రంగాల్లో భారత్ 2.17 లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు- అంచనా వేయబడిందని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు. భారతీయ అవుట్‌సోర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకుని చాబహార్ పోర్టు మినహాయింపు ఎత్తివేయడతో మన వ్యూహాత్మక ప్రయోజనాలకు నష్టం వాటిల్లింది. భారతీయ వస్తువులపై వందశాతం సుంకం విధించాలని ఇయు ఇచ్చిన పిలుపు కూడా అంతే అని ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు.

## యూరోపియన్ విమానాశ్రయాలపై సైబర్‌దాడి

**పలు విమానాలు రద్దు..కొన్ని ఆలస్యం**

**న్యూఢిల్లీ :** లండన్‌లోని హీత్రో, బెల్జియంలోని బ్రసెల్స్, జర్మనీలోని బెర్లిన్ సహా పలు యూరోపియన్ విమానాశ్రయాలు సైబర్‌దాడికి గురయ్యాయి. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలిగింది. సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్ష్యంగా చేసుకోవడంతో చెక్-ఇన్, బోర్డింగ్ వ్యవస్థలు వంటి సేవలు నిలిచిపోయినట్లు- విమానాశ్రయ అధికారులు వెల్లడించారు. విమానాశ్రయ సేవల్లో అంతరాయం నెలకొనడంతో అనేక విమానాలు ఆలస్యం కాగా.. పలు విమానాలు రద్దయినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. దీంతో వివిధ దేశాలకు వెళ్లాల్సిన వేలాదిమంది ప్రయాణికులపై ప్రభావం పడింది. విమానాల స్థితిని తెలుసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని విమానాశ్రయ అధికారులు ప్రయాణికులకు సూచించారు. సైబర్ దాడి కారణంగా బ్రసెల్స్ విమానాశ్రయంలోని ఆటోమేటెడ్ చెక్‌ఇన్, బోర్డింగ్ సేవలు పనిచేయడం లేదని అక్కడి అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం సిస్టమ్‌ను సరిచేసేందుకు తమ సాంకేతిక బృందం శ్రమిస్తోందని..త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే విమానాశ్రయానికి చేరుకున్న ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఏర్పాట్లు- చేసినట్లు- తెలిపారు. యూరప్‌లోని దాదాపు అన్ని ప్రఖ్యాత విమానాశ్రయాలు సైబర్ దాడికి గురైనట్లు- అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. సిస్టమ్ ప్రొవైడర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య వల్ల విమానాలు ఆలస్యమవ్వడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నట్లు- తెలిపాయి.

## ట్రంప్ నిర్ణయంతో అమెరికాకే కష్టాలు

**నిపుణులు ఇక యూఎస్ గడప తొక్కరు... వికసిత్ భారత్‌కు ఇది టర్బో ఛార్జర్**
**వీసా ధరలపై నీతి ఆయోగ్ మాజీ సిఇవో అమితాబ్‌కాంత్**

**న్యూఢిల్లీ:** హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయంపై నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ స్పందించారు. ఆ చర్య అమెరికానే ఉక్కిరిబిక్కిరి చేస్తుందని వ్యాఖ్యానించారు. ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది. భారతదేశాన్ని టర్బోఛార్జ్ చేస్తుంది. ప్రపంచస్థాయి ప్రతిభకు తలుపులు మూసేయడం వల్ల అమెరికాలో ఏర్పడాల్సిన ల్యాబ్స్, పేటెంట్లు-, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు బెంగళూరు, హైదరాబాద్, పుణె, గుర్గావ్‌లకు వచ్చేస్తాయి. దాంతో భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది. ఆమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుందని అమితాబ్‌కాంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మన దేశానికి మేలు చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇదొక నిర్లక్ష్యపూరిత ప్రయత్నం. మన శ్రామికశక్తిని ఎంతోకాలంగా బలోపేతం చేసిన, ఆవిష్కరణలకు దోహదం చేసిన, లక్షలాది మంది అమెరికన్లకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటు-చేయడంలో సహాయపడిన అధిక నైపుణ్యం కలిగిన కార్మికులను అమెరికా నుంచి దూరం చేయడమే అవుతోందపి యూఎస్ కాంగెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి అన్నారు. హెచ్-1బీ ప్రోగ్రామ్ అనేది ఆవిష్కరణలకు ప్రాణాధారం. దానిద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంట్‌ను అమెరికా ఆకర్షిస్తోంది. ఈ ఫీజు వల్ల ఇకపై అడ్డంకులు ఎదురుకానున్నాయి. భిన్నమైన టాలెంట్ ఆధారంగా నడిచే చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లను అణచివేస్తుంది. ఆర్థికవ్యవస్థ దూసుకెళ్లేందుకు ఉపకరించే నిపుణులను దూరం చేస్తుందని జోబైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా అన్నారు. ఈ నిర్ణయం దురదృష్టకరమని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సాఫ్ట్‌వేర్, టెక్ పరిశ్రమకు నష్టం చేకూర్చనుందని అంచనా వేస్తున్నారు. స్టెమ్ కోర్సు ద్వారా యూఎస్ విద్యాభ్యాసం చేసినవారిపై ఇప్పటికే ఏఐ, టారిఫ్‌లు ప్రభావం చూపుతుండగా, ఈ ఫీజు పెనుభారం కానుందని చెప్తున్నారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దాంతో ఆ సంస్థలు వారిని నియమించుకునేందుకు మొగ్గు చూపకపోవచ్చని తెలుస్తోంది.

## అమెరికా వీసాలతో టెక్ కంపెనీలపై భారం

**నాస్కామ్ సర్వీసెస్ కంపెనీ ఆందోళన**

**న్యూఢిల్లీ :** హెచ్-1బీ వీసా రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా తీసుకున్న నిర్ణయం భారత టెక్ కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ ఆందోళన వ్యక్తంచేసింది. ఈ పరిణామాలతో ఆఫ్‌షోర్ ప్రాజెక్టులకు అంతరాయం కలిగిస్తుందని తెలిపింది. అంతేకాకుండా 24గంటల్లోనే దీనిని అమలు చేస్తున్నట్లు- చెప్పడం కూడా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార సంస్థలు, నిపుణుల్లో మరింత అనిశ్చితికి కారణమైందని ఆందోళన వ్యక్తం చేసింది. హెచ్-1బీ వీసా రుసుము ఆదేశాలకు సంబంధించిన వివరాలను విశ్లేషిస్తున్నాం. ఇటువంటి ధోరణి అమెరికా ఆవిష్కరణల వ్యవస్థతోపాటు- ఉద్యోగాలపైనా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఈ వీసాలపై అంతర్జాతీయ, భారత కంపెనీల కోసం అమెరికాలో పనిచేస్తున్న భారతీయులపైనా ప్రభావం చూపుతుందని నాస్కామ్ వెల్లడించింది. అయితే, తాజా ప్రకటన నేపథ్యంలో మార్పులకు సంబంధించి -ల్గ÷కె-ంట్‌లతో ఆయా కంపెనీలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపింది. మరోవైపు హెచ్-1బీ వీసా రుసుము సాధారణంగా 2వేల నుంచి 5వేల డాలర్లుగా ఉంటు-ంది. ప్రస్తుతం దీన్ని లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా నిర్ణయం తీసుకుంది. ఈ వీసా కార్యక్రమం కింద భారత్‌కు చెందిన అనేక కంపెనీలు ప్రయోజనం పొందుతున్నాయి. వేలాది మంది నిపుణులను అమెరికాకు పంపిస్తున్నాయి.

## మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

**ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ**
**బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రశంసలు**
**23నజరిగే కార్యక్రమంలో అవార్డు బహుకరణ**
**అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ :** మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడింది. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్‌లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో ఆయన గౌరవాన్ని మరింత పెంచింది. మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. మోహన్ లాల్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'వృషభ'. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. నంద కిషోర్ దర్శకత్వంలో కనెక్ట్ మీడియా, బాలాజీ - టెలిఫిలిమ్స్‌తో కలిసి అభిషేక్ వ్యాస్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీ టీజర్ ఇప్పటికే విడుదలైంది. 'యుద్ధాలు, భావోద్వేగాలు, గర్జన'.. ఈ సినిమా కథ ఇదే. మైథాలజీతో పాటు- యాక్షన్, డ్రామా, సస్పెన్స్ ఇలా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మోహన్ లాల్ నట విశ్వరూపాన్ని చూస్తారని మేకర్స్ చెప్పారు. తెలుగు, మలయాళం భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమా రిలీజ్ కానుంది. తెలుగులో ఆయన నటించిన జనతా గ్యారేజ్ మంచి పేరు సంపాదించింది. మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోను పంచుకుంటూ మోహన్‌లాల్ నట వైవిధ్యాన్ని ప్రధాని ప్రశంసించారు. మలయాళ సినిమాకు దివిటీలా నిలిచారని కొనియాడారు. కేవలం మలయాళమే కాకుండా, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ అద్భుతమైన పాత్రలు పోషించారని, ఎంతో స్ఫూర్తిని నింపారని అన్నారు. మరో మలయాళ స్టార్ మమ్ముటి కూడా మోహన్‌లాల్‌కు అభినందనలు తెలిపారు.

తనకు మోహన్‌లాల్ సోదరుడివంటివారని, ఆయన అద్భుత సినీ ప్రయాణినికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని అన్నారు.

# రౌడీయిజం చేస్తామంటే ఊరుకోను




మొదటి పేజీ తరువాయి

వచ్చాయని తెలియజేశారు. నిత్యావసర ధరలు అందుబాటులోకి వచ్చాయని, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని చెప్పారు. చెత్త పన్ను తొలగించడంతోపాటు– చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తామని తెలిపారు. ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడులో రౌడీయిజాన్ని అణచివేస్తానని చెప్పుకొచ్చారు. చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా తొలగిస్తానని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఉద్ఘాటించారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. పాత వస్తువులు ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు ఇస్తామని, త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తామని అన్నారు. ఆరోగ్య బీమాకు సాంకేతిక సాయం చేసేందుకు బిల్ గేట్స్ ముందుకొచ్చారని, 2047 కల్లా రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు వేస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని, పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా మాచర్లకు తాగునీటి సమస్య ఉందని అన్నారు. కేంద్రంతో మాట్లాడి చిల్లీ బోర్డు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం బాగా తగ్గాలని అధికారులకు సూచించారు. యూరియా వల్ల వ్యాధులు పెరుగుతాయని.. పంజాబ్ పరిస్థితి చూశామని, మాచర్లకు వందపడకల ఆస్పత్రి మంజూరు చేస్తున్నానని వెల్లడించారు. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, ఇప్పుడు మాచర్లకు ఎవరైనా స్వేచ్ఛగా వచ్చే పరిస్థితి కల్పించామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ. వేలు ఇస్తున్నామని అన్నారు.మీ ఇళ్ల వద్దకు వాహనాలు పంపిస్తామని..పాత వస్తువులు ఇవ్వండని, విశాఖ, గుంటూరులో వేస్ట్ టు–ఎనర్జీ ప్లాంట్లు– ఉన్నాయని అన్నారు. త్వరలో రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో ఎ÷–లాంట్లు– నిర్మిస్తామని, సంజీవని ప్రాజెక్టు ప్రారంభించబోతున్నామని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా అందరికీ రూ. 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నామని, పేదవారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టిఆర్ వైద్యసేవ కింద రూ. 25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని అన్నారు. మాచర్లను మోడల్ మున్సిపాలిటీ–గా మారుస్తామని, పశువులకు హాస్టళ్లు నిర్మిస్తామని.. అన్నింటిని అక్కడికే తరలిస్తామని చెప్పారు. పశువులకు షెడ్లు కట్టిస్తామని.. గడ్డి అక్కడికే పంపిస్తామని, పల్నాడు జిల్లాలో పేదరికం తగ్గేందుకు ప్రత్యేక నిధులు ఇస్తామని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వంలో మాచర్లలో ప్రజాస్వామ్యం లేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మాచర్లలో చాలా అరాచకాలు జరిగాయని.. అన్నీ చూశామని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వంలో మాచర్లలో స్వాతంత్ర్యం వచ్చిందన్న ఆనందం ప్రజల్లో ఉందని తెలిపారు. గతంలో ఆత్మకూరు రాకుండా తనను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికలకు వస్తే దాడులు చేశారని గుర్తుచేశారు. పల్నాడు వైసీపీ నేతలను ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండాలంటూ చంద్రబాబు హెచ్చరించారు. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలపై వైసీపీ నేతలు దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదామని పిలుపునిచ్చారు. దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఇస్తున్నామని ప్రకటించారు. కొందరు మాటలు మాత్రమే చెబుతారని.. తాము చేతల్లో చూపిస్తామని స్పష్టం చేశారు. అందరికీ ఆదాయం పెరగాలనేదే తన లక్ష్యమని ఉద్ఘాటించారు. వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. చెత్త నుంచి పెద్దఎత్తున సంపద సృష్టించే అవకాశం ఉందని.. త్వరలోనే రాజమండ్రి, నెల్లూరు, కడప, కర్నూలులో వేస్ట్ టు– ఎనర్జీ ఎ÷–లాంట్లు– ఏర్పాటు– చేస్తామని వివరించారు. జూన్ 26వ తేదీకి ఏపీ మొత్తం ఎ÷–లాస్టిక్ రహితంగా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఉల్లి రైతులకు హెక్టారుకు రూ.50 వేల ఆర్థిక సాయం

**అమరావతి :** ఉల్లి సాగు చేసే ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు ప్రకటించారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా ఈ నిర్ణయం తీసుకున్నామని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సహాయం అందిస్తున్నామని సీఎం స్పష్టం చేశారు. ధరల పతనంతో నష్టపోతున్న రైతులను ఆదుకోవడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 45 వేల ఎకరాల్లో ఉల్లి సాగు చేస్తున్న రైతులకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది. రైతులు తమ పంటను ఆరబెట్టి, గ్రేడింగ్ చేసుకుని మంచి ధర వచ్చినప్పుడు అమ్ముకోవచ్చని, వారి పంట అమ్మకాలతో సంబంధం లేకుండానే 'ఈ–పంట' ఆధారంగా ఈ ఆర్థిక సహాయాన్ని నేరుగా అందిస్తామని ప్రభుత్వం వివరించింది. "రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అనే సిద్ధాంతాన్ని మా ప్రభుత్వం బలంగా నమ్ముతుంది. అందుకే అన్నదాతలకు ఏ కష్టం వచ్చినా ఒక అడుగు ముందుకేసి అండగా నిలుస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత 15 నెలల కూటమి ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, అనేక సందర్భాల్లో వారిని ఆదుకున్నామని సీఎం గుర్తుచేశారు. తమ హయాంలో రైతుల సమస్యలపై వేగంగా స్పందించినట్లు తెలిపారు. పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.3,200 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని, మద్దతు ధర లేక ఇబ్బంది పడిన మామిడి రైతులను రూ.260 కోట్లతో ఆదుకున్నామని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పతనమైనప్పుడు హెచ్‌డీ పొగాకు రైతులను రూ.271 కోట్లతో, కోకో గింజల రైతులకు రూ.14 కోట్లు ఖర్చు చేసి కిలోకు రూ.50 చొప్పున చెల్లించి భరోసా కల్పించామని పేర్కొన్నారు. అదేవిధంగా, కాఫీ పంటకు బెర్రీ బోరర్ వ్యాధి సోకినప్పుడు గిరిజన రైతులకు కేజీకి రూ.50 నష్టపరిహారం అందించామని, టమాటా రైతులు నష్టపోకుండా ఉండేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా రూ.12 కోట్లతో పంటను కొనుగోలు చేశామని చంద్రబాబు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామని, కేవలం 15 నెలల కాలంలోనే ధాన్యం సేకరణకు రూ.13,500 కోట్లు ఖర్చు చేశామని ఆయన వివరించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వ సూచనలు పాటిస్తూ, డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని సీఎం పిలుపునిచ్చారు.

## రాజమండ్రి వాసులకు శుభవార్త



మొదటి పేజీ తరువాయి

విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 1 నుంచి ఈ మార్గంలో అలయన్స్ ఎయిర్ విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు. అక్టోబర్ 1న ఉదయం 9.25గంటలకు తిరుపతి నుంచి రాజమహేంద్రవరం విమానం చేరుకుంటుందన్నారు. తిరుగు ప్రయాణం ఉదయం 10.15గంటలకు ఉ ంటుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ఈ విమాన సర్వీసులు వారంలో మూడు రోజుల పాటు– సర్వీసులందిస్తాయని 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ కొత్త విమాన సర్వీసు ఉ దయం 07:40 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఉదయం 9.25గంటలకు రాజమహేంద్రవరం చేరుకొని.. తిరిగి అక్కడ ఉదయం 9.50గంటలకు బయల్దేరి 11.20గంటలకు తిరుపతి చేరుకోనుంది. ఈ కొత్త సర్వీసు ప్రాంతీయ కనెక్టివిటీ–ని పెంచడమే కాకుండా తిరుమలలో శ్రీవారిని దర్శించుకొనే భక్తులకు ఎంతో ఉపయుక్తం కానుందన్నారు. కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్ అన్న సీఎం చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా ఈ సర్వీసును ఏర్పాటు– చేయడం జరిగిందన్నారు. ఈ రూట్‌లో విమాన సర్వీసులు నడపనున్న అలయెన్స్ ఎయిర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాలతో నలుగురు మృత్యువాత

మొదటి పేజీ తరువాయి

లక్ష రూపాయల చొప్పున నాలుగు కుటు–ంబాలకు మంత్రి రూ.4 లక్షలు అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ ధీరజ్‌తో కలిసి మంత్రి పరామర్శించారు. శుక్రవారం రాత్రి వరదనీటిలో కొట్టు–కుపోయి షేక్ ముని, ఇలియాస్, గణేష్ అనే వ్యక్తులు మృతి చెందారు. నిన్న రాత్రి గల్లంతైన బాలిక యామిని మృతదేహాన్ని ఇవాళ ఉదయం గుర్తించారు. సంఘటనా స్థలం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోని మాండవ్య నదిలో ఉన్న మురుగు కాలువలో బాలిక మృతదేహం లభ్యమైంది. నాలుగు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి ధైర్యం చెప్పారు. రాయచోటిలో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు, వరదలు రావడంతోనే ప్రమాదాలు చోటు–చేసుకున్నాయని మంత్రి తెలిపారు. మురుగు కాలువల్లో కొట్టు–కుపోయి నలుగురు మృతి చెందడం కలచివేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గత 30 ఏళ్లలో రాయచోటిలో ఇంతటి భారీ వర్షం ఎన్నడూ చూడలేదన్నారు.

## విద్యావైద్య రంగాలను నిర్లక్ష్యం

### జగన్ పాలనపై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి



**అమరావతి :** వైకాపా హయాంలో 17 మెడికల్ కాలేజీలు తెచ్చినట్లు జగన్ చెప్పిన మాటలు పచ్చి అబద్ధమని మంత్రి సంధ్యారాణి విమర్శించారు. ఐదేళ్లకాలంలో విద్యవైద్యరంగాలను పూర్తిగా నిరల్క్ష్యం చేశారని మండిపడ్డారు. ఆయన హయాంలో రాష్ట్ర ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని చెప్పారు. రూ.1,451 కోట్లు– పూర్తిగా కేంద్ర నిధులే అని.. రాష్ట్రం వాటా సున్నా అని పేర్కొన్నారు. పులివెందుల సహా పలు కాలేజీలకు ఎన్ఎంసీ అనుమతుల రద్దుకు జగన్ వైఫల్యమే కారణమన్నారు. తెదేపా పాలనలో మొత్తం 28 మెడికల్ కళాశాలలు స్థాపించాం. మా పార్టీ హయంలోనే నిమ్స్, స్విమ్స్, ఎయిమ్స్, జినోమ్ వ్యాలీ, మెడ్–టె–క్ సిటీ– వంటి సూపర్ స్పెషాలిటీ– సంస్థలు ఏర్పాటు– చేశాం. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ, ప్రతి కుటు–ంబానికి ఆరోగ్య బీమా సీఎం చంద్రబాబు సంకల్పం. పీపీపీ మోడల్‌లో అధునాతన వైద్య సదుపాయాలు కల్పిస్తామని సంధ్యారాణి అన్నారు.

## పలువురు ఐఎఎస్‌ల బదిలీ

**అమరావతి :** రాష్ట్రంలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లను ప్రభుత్వం చేపట్టింది. కృష్ణా జిల్లా జేసీగా మల్లారపు నవీన్, నెల్లూరు జిల్లా జేసీగా మొగిలి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఏపీజెన్‌కో ఎండీగా ఎస్.నాగలక్ష్మి, స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ ఐజీగా అంబేడ్కర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌గా చామకూరి శ్రీధర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

పట్టణాభివృద్ధిశాఖ అదనపు కమిషనర్‌గా అమిలినేని భార్గవ్ తేజ, రాష్ట్ర ఖాదీ బోర్డు సీఈవోగా కట్టా సింహాచలం, రీహాబిలిటేషన్, రీసెటిల్‌మెంట్ డైరెక్టర్‌గా పి.ప్రశాంతి, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శిగా ఎ.మల్లికార్జున నియమితులయ్యారు. ప్రస్తుతం పోస్టింగ్‌లు పొందిన అధికారుల స్థానంలో ఇప్పటికే విధులు నిర్వర్తిస్తున్న వారి నియామకాలకు సంబంధించి విడిగా ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు– ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు.

## ఏపీలో మారిన పనివేళలు



మొదటి పేజీ తరువాయి

బిల్లు–2025', 'ఫ్యాక్టరీస్ సవరణ బిల్లు–2025'లను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సభలో ప్రవేశపెట్టగా, అవి ఆమోదం పొందాయి. కొత్త నిబంధనల ప్రకారం, దుకాణాలు మరియు ఇతర సంస్థల్లో రోజువారీ పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచారు. ఫ్యాక్టరీలలో ప్రస్తుతం ఉన్న 9 గంటల పని సమయాన్ని కూడా 10 గంటలకు సవరించారు. అయితే, వారానికి మొత్తం పని గంటల పరిమితిని 48 గంటలుగానే యథాతథంగా కొనసాగించారు. దీంతో పాటు ఉద్యోగుల ఓవర్‌టైమ్ పరిమితిని కూడా గణనీయంగా పెంచారు. గతంలో మూడు నెలలకు 75 గంటలుగా ఉన్న ఓవర్‌టైమ్ పరిమితిని ఇప్పుడు 144 గంటలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కొత్త సవరణల్లో భాగంగా మహిళల రాత్రిపూట షిఫ్టులపై ఉన్న ఆంక్షలను ప్రభుత్వం సడలించింది. ఇకపై మహిళలు తమ అంగీకారంతో రాత్రి 7 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు కూడా విధుల్లో పాల్గొనవచ్చు. అయితే, రాత్రి షిఫ్టులలో పనిచేసే మహిళా ఉద్యోగులకు పూర్తి భద్రతతో పాటు ఇంటి నుంచి కార్యాలయానికి సురక్షిత రవాణా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత పూర్తిగా యాజమాన్యాలదేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫ్యాక్టరీలలో పనిచేసే ఉద్యోగులకు ప్రతి ఆరు గంటల పనికి అరగంట విరామం తప్పనిసరిగా ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి వారి మొత్తం పని సమయం రోజుకు 12 గంటలు మించరాదని బిల్లులో పేర్కొన్నారు. 20 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న చిన్న సంస్థలకు కొన్ని నిబంధనల నుంచి మినహాయింపులు కల్పించినప్పటికీ, కీలకమైన భద్రతా నియమాలను మాత్రం తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది.

## తిరుమల శ్రీవారికే శఠగోపం

మొదటి పేజీ తరువాయి



పాలనలో అవినీతి రాజ్యమేలింది. అరాచకం పెచ్చరిల్లింది. దొంగలు, దోపిడీదారులు, మాఫియా డాన్లకు ఏపీని కేరాఫ్ అడ్రస్ మార్చారు. గనులు, భూములు, అడవులు, సమస్త వనరులతోపాటు– జనాన్ని దోచుకున్న జగన్ గ్యాంగ్.. చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదల్లేదు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి తితిదే ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పడ్డారు. రూ.కోట్ల విలువైన సొత్తు కొల్లగొట్టారు. ఆ డబ్బులు రియల్ ఎస్టేట్‌లో పెట్టు–బడులు పెట్టారు. తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు వాటాలు అందాయని నిందితులే చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు రూ.వందల కోట్లు– రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు తితిదే ఛైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి.. అతడి మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి యత్నించారు. అధికార అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూను కల్తీ చేశారు. అన్న ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారు. తిరుమల దర్శనాలను అమ్మేసి సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం దుర్లభం చేశారు. ఏడుకొండల జోలికి వెళ్లొద్దు, శ్రీవారికి అపచారం తలపెట్టవద్దని.. నాడు చంద్రబాబు బతిమాలి చెప్పినా జగన్ వినలేదు. ఏడుకొండలవాడు చాలా పవర్ ఫుల్ సామి. ఆయనకు అపచారం తలపెట్టినా, ఆయన సన్నిధిలో అవినీతికి పాల్పడినా.. ఏం జరుగుతుందో తెలిసికూడా జగన్, భూమన ఏకంగా పరకామణినే దోచేశారు. గుడిలో హుండీని దోచేసిన పాపాలతో జగన్ గ్యాంగ్ పాపం పండింది. పరకామణి వీడియోలు ఈరోజు బయటపడ్డాయి. నిందితులే వైకాపా పాపాల చిట్టా విప్పబోతున్నారని లోకేశ్ పేర్కొన్నారు.

## ముగిసిన మిథున్ రెడ్డి సిట్ విచారణ

మొదటి పేజీ తరువాయి

విజయవాడకు తరలించి ప్రశ్నించారు. శనివారం దాదాపు నాలుగు గంటల పాటు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. స్కామ్‌కు సంబంధించిన కీలక అంశాలపై అధికారులు ఆరా తీసినట్లు సమాచారం. రెండు రోజుల కస్టడీలో భాగంగా తొలిరోజైన శుక్రవారం కూడా సిట్ అధికారులు మిథున్ రెడ్డిని నాలుగు గంటలకు పైగా విచారించారు. ఆ సమయంలో ఆయనకు 50కి పైగా ప్రశ్నలు సంధించినట్లు వార్తలు వచ్చాయి. రెండు రోజుల పాటు సాగిన ఈ విచారణలో అధికారులు పలు కీలక వివరాలు రాబట్టినట్లు భావిస్తున్నారు. విచారణ ముగిసిన నేపథ్యంలో, ఆయన్ను విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచి, అనంతరం తిరిగి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నారు.

## మద్యం ముడుపుల కుంభకోణం

**అమరావతి :** మద్యం ముడుపుల కుంభకోణంలో చెన్నై, హైదరాబాద్‌లో సిట్ అధికారుల సోదాలు ముగిశాయి. చెన్నైలో మూడు కంపెనీల్లో శనివారం మధ్యాహ్నం వరకూ సోదాలు జరిగాయి. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోదరుడు వైఎస్ అనిల్ రెడ్డికి చెందిన మొత్తం 8 కంపెనీలు, ఆయన నివాసాలు రెండింటిపై సిట్ దాడులు చేసింది. ఇందులో భాగంగా కీలక డేటాను సిట్ బృందం స్వాధీనం చేసుకుంది. చెన్నైలో ఆయా కంపెనీలకు చెందిన బ్యాంక్ లావాదేవీలు చూసే అకౌంటెంట్లు–, ఆడిటర్లను విచారణకు రావాల్సిందిగా నోటీ–సులు ఇవ్వాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంలో సునీల్ రెడ్డి కంపెనీలపై నిర్వహించిన సోదాల్లో వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలకు నగదు బదిలీ అయినట్లు– అధికారులు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగానే సిట్ బృందాలు చెన్నై, హైదరాబాద్‌లో అనిల్ రెడ్డి నివాసాలు, కంపెనీలపై సోదాలు చేపట్టింది. చెన్నైలోని ఆల్వార్ పేట, విజిపి లేఅవుట్‌లోని అనిల్ రెడ్డి నివాసాలపైనా దాడులు నిర్వహించాయి సిట్ బృందాలు. మద్యం ముడుపులను బ్లాక్‌ను వైట్‌గా మార్చుకునేందుకు ఈ కంపెనీల ద్వారా విదేశాల్లోని షెల్ కంపెనీలకు పంపారని సిట్ భావిస్తోంది. 2019 నుంచి 2024 వరకు ఈ కంపెనీల్లోకి వచ్చిన పెట్టు–బడులు, అనిల్ రెడ్డి కొనుగోలు చేసిన ఆస్తులు, నిధులు ఎక్కడ నుంచి వచ్చాయనే అంశాలపై ఆరా తీశారు. చెన్నై, హైదరాబాద్‌లో ఉన్న ఏడు బృందాలు ఈరోజు రాత్రికి విజయవాడ చేరుకునే అవకాశం ఉంది. ఆది, సోమవారాల్లో డేటాను విశ్లేషించి తదనంతర దర్యాప్తును చేపట్టాలని సిట్ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. సన్నిహితులు, సమీప బంధువులను సిట్ సరౌండ్ చేయడంతో వైసీపీ, తాడేపల్లి ప్యాలెస్‌లో ఉక్కపోత నెలకొంది.

## సైబర్ మోసంలో విశ్రాంత వైద్యుడు

**బాపట్ల :** బాపట్ల జిల్లా చీరాల పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీ మోసం జరిగింది. విశ్రాంత వైద్యుడి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.1.10 కోట్లు– కాజేసిన ఘటన కలకలం రేపింది. చీరాలకు చెందిన ఓ విశ్రాంత వైద్యుడికి ఫోన్ చేసిన సైబర్ కేటుగాళ్లు.. మనీలాండరింగ్‌కు పాల్పడ్డావంటూ బెదిరించారు. డబ్బులు పంపిస్తే తిరిగి ఖాతాలో జమచేస్తామని చెప్పారు. నిజమేనని నమ్మిన విశ్రాంత వైద్యుడు.. పలు దఫాలుగా రూ.1.10 కోట్లు– పంపించాడు. ఆ తర్వాత నగదు తన ఖాతాలో జమకాకపోవడం, ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు– ఒకటో పట్టణ సీఐ సుబ్బారావు తెలిపారు.

# PHCలో ENT (చెవి, ముక్కు, గొంతు)హెల్త్ క్యాంప్

- డాక్టర్. అమూల్య ప్రియదర్శిని.





**దౌల్తాబాద్ మండలం,సెప్టెంబర్,20-09(సమయం న్యూస్) :** "స్వస్త నారి స్వశక్త పరివార్ అభియాన్" మెగా హెల్త్ క్యాంప్ లో భాగంగ వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ PHC లోజరిగిన ENT (చెవి, ముక్కు, గొంతు) కు సంబంధించిన క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇట్టి క్యాంప్ లో 132 మందిని పరీక్షించడంజరిగిందని PHC వైద్యాధికారిని డాక్టర్ అమూల్య ప్రియదర్శిని తెలిపారు.ఇట్టి క్యాంప్ లో హైదరాబాద్ నుండి వచ్చిన ENT స్పెషలిస్ట్ డాక్టర్ నాగరాజు, డాక్టర్ సంతోష్, సూపర్ వైజర్ రఫీ,మంజుల MLHP, రాహత్ STS, మరియు ANM's తిరుపతమ్మ, మంగమ్మ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి





- మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

**మద్దూరు,సెప్టెంబర్,20-09(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూర్ మున్సిపాలిటీ (మం) లోని ఎస్సీ కాలనీ లో సీసీ రోడ్లు మంజూరు అయినా వారి యొక్క కాలనీలో సీసీ రోడ్లు వేయుటకు కొందరు కొన్ని రోజులు గా నిరాకరించడం జరిగింది.అక్కడికి మున్సిపల్ కమిషనర్ వెళ్లి ఇరువురి మధ్య చర్చలు జరిపి సీసీ రోడ్లు వేయుటకు అనుమతిని ఇప్పించడం జరిగింది. అనంతరం మద్దూరు మున్సిపాలిటీలోని ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేసుకుని మొదటి విడత బిల్లును మంజూరు చేసుకోగలరని.బేస్మెంటు కట్టని వారు త్వరగా కట్టుకోగలరని లబ్ధిదారులకు మద్దూరు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.

# వరి పంటను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున



**తొగుట సెప్టెంబర్ 20 (సమయం న్యూస్) :** మండలం లోని పెద్ద మాసాన్ పల్లి గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున వరి పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొట్ట మరియు కంకి బయటికి వచ్చే దశలో ఉంది అక్కడా అక్కడా వరికి ఉల్లికోడు ఆశించింది . సాధారణంగా వర్షాలు ఆలస్యమయ్యి నాట్లు ఆలస్యంగా అయినప్పుడు ఉల్లికూడు వస్తుంది నారుమడి దశలో మరియు పిలక దశలో ఎక్కువగా ఆశిస్తుంది ఉల్లికోడు వల్ల పిలకలు ఉల్లికాడల వలే పొడవాటి గొట్టాలుగా మారి, ఆ పిలుకలకు కంకులు ఏర్పడవు . సకాలంలో దీనిని అరికట్టకపోతే దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. ఒక దుబ్బుకి ఒక ఉల్లి కోడు సోకిన పిలుక ఉన్నట్లయితే ఆర్థిక నష్ట పరిమితికి చేరుకున్నట్లు గా గమనించి . నివారణ చర్యల చేపట్టాలి. ఫిప్రోనిల్ 5శాతం, ఎస్.సి 2.5మి.లీ చొప్పున ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు.

# పెన్షన్లు పెంచకుంటే,స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పుతాం

- గ్రామపంచాయతీ కార్యాలయాల ముట్టడి విజయవంతం
- వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూమా దేవదానం
- వి హెచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండ్రు ఉప్పలయ్య



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 20 :** వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు చేతివృత్తుదారుల ఆసరా పింఛన్దారుల పింఛన్లు పెంచాలని శనివారంరోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయల ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో జగదేవపూర్ మండలం లో ని అన్ని గ్రామపంచాయతి కార్యాలయల ముట్టడి విజయవంతంగా ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూమా దేవదానం,మండల ప్రధాన కార్యదర్శి గుండ్రు ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మరిచి వికలాంగులను చేయూత పింఛన్దారులను మోసం చేస్తుందని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మొదటి నెల నుంచి 4016 ఉన్న వికలాంగుల పింఛను 6016 ఇస్తామని చేయూత పింఛన్లు అన్నిటిని 2016 నుండి 4016 కీ ఇస్తామని చెప్పి ఇప్పటికీ 20 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంచలేదని వాపోయారు గత రెండు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ ధరలు అనేక పోరాటాలు సభలు చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరు వచ్చినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షన్లు పెంచకుంటే కొత్త పెన్షన్ ఇవ్వకుంటే అన్ని వర్గాలను కలుపుకొని రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి తగిన గుణ-పాఠం చెబుదామని హెచ్చరించారు జగదేవ్పూర్ మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు చేతివృత్తుల కార్మికులు పెన్షన్లు తీసుకునే ప్రతి ఒక్కరు కొత్తగా పెన్షన్ల అప్లై చేసుకునే వారు భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు వివిధ గ్రామపంచాయతి కార్యాలయాల్లో కార్యదర్శులు వినత వినతిపత్రం సమర్పించారు దౌలాపూర్ గ్రామం లో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ముక్కెర నాగరాజు జై భీమ్ యూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడి చేసి అనంతరం వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాలకిషన్ వృద్ధులు వితంతువులు వికలాగులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుపై నిలిచిన నీటిలో కూర్చుని నిరసన తెలిపిన బిజెపి నాయకులు




**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 20:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపల్ లో గత పాలకుల అవినీతి భూకబ్జాల వల్లనే ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువలు కబ్జాలకు గురయ్యాయని బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్ అన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ ఊర చెరువు నుండి వరద నీరు పొంగి పొర్లిపోవడంతో గ్రామంలోని శివాలయం కాలనీ ప్రజలు, ప్రధాన రహదారిపై వరద నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్యను గత ఐదు సంవత్సరాల నుండి అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని కబ్జాకు గురైన కాలువలో మ-రమ్మత్తు చేపట్టి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాలనీ వాసులకు మద్దతుగా గజ్వేల్ బిజెపి పార్టీ నేతలు మద్దతు పలుకుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ టిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల భూకబ్జాల తోటే ప్రజ్ఞాపూర్ ఊర చెరువు అలుగు పారి వరద నీరు రోడ్లపై పారుతుందని, వర్షాలు పడిన ప్రతిసారి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రాకపోకలకు వాహన దారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. స్థానిక పోలీసులు భారీగేట్లు ఏర్పాటు చేసి వాహనాలను వన్ - వే లో పంపించడం ద్వారా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేసీఆర్ ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని చెరువు కాలువలు కబ్జా చేసిన వారిపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను తీర్చని యెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులుహకుడిక్యాల రాములు, టెలికాం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీను, ఎస్సీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా నాయకులు జిల్లా రమేష్, చేప్యాల వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దురి నరసింహ, పట్టణ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి ప్రసాద్, పట్టణ కార్యదర్శి చిక్కుడు ప్రసాద్, సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, ఐల మహేందర్, కొలుపుల నరేందర్, కాశమైన సందీప్, కోటే స్వామి, నిరంజన్ రెడ్డి, ఎల్ల మధు, గడియారం రాజేశ్వరి చారి, కాళ్ల సాయి, తిప్పతి నరేష్, చిక్కుడు సాయి, అభినాష్ చారి, పార్థేశ్వర కాలనీవాసులు, ఏ బి సి చిల్డ్రన్ మరియు యశస్వి ఆర్థోపెటిక్ హాస్పిటల్ యాజమాన్యం, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న నెరలపై "షీ" టీమ్ పోలీసుల అవగాహన









**బొంరస్ పేట మండలం,సెప్టెంబర్,20-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి( IPS) మరియు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశానుసారం

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం బొంరస్ పేట మండల పోలీస్ స్టేషన్ పరిధి లోని ఏర్పుమల్ల గ్రామములోని మండలపరిషత్ ప్రాథమిక కోన్నతపాఠశాల లో పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు,కళ బృందం ఇంచార్జ్ అశోక్,లోకల్ లీడర్స్, పీ.యస్ సమక్షంలో విద్యార్థినీ,లకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.మహిళ పై జరుగుతున్న నేరాలు.నిర్భయ చట్టం, POCSO Act గురించి.100డయాల్, "షీ" టీమ్ నం -181. సీసీ కేమెరాలు.బాల్య వివాహాలు.బాల కార్మిక వ్యవస్థ.కమ్యూనిటీ పోలిసింగ్.మానవ అక్రమ రవాణా. మద్యపాన నిషేధం.బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు.గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం.Cyber crimes No:1930 పై అవగాహన.వివిధ అంశాలపై విద్యార్థిని లకు అవగాహన కల్పించడం .పాఠశాల ప్రధాన ఉపా ధ్యాయుడు వెంకట్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యా ర్థినిలు,మరియు "షీ" టీమ్ సభ్యులు బి.సావిత్రి పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలను విస్తృతపరచాలి

- డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ రావు
- జిన్నారం, గడ్డపోతారంలో కొత్త లయన్స్ క్లబ్‌లు ఏర్పాటు

**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 20(సమయం న్యూస్) :** లయన్స్ క్లబ్ సేవలను విస్తృతం చేయాలని డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ రావు పిలుపునిచ్చారు. జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీలలో కొత్త లయన్స్ క్లబ్‌ల ఏర్పాటు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవ చేయాలనే మనసు ఉన్నవారికి లయన్స్ క్లబ్ మంచి వేదికగా నిలుస్తుందని అన్నారు. కొత్తగా ఏర్పడిన క్లబ్‌లు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లాలో ఆదర్శ క్లబ్‌లుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ లయన్స్ క్లబ్ స్నేహబంధు ఛైర్మెన్ రాఘవేంద్ర రావు, జనరల్ సెక్రటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు. జిన్నారం మున్సిపల్ లయన్స్ క్లబ్‌కొత్తగా ఏర్పడిన జిన్నారం మున్సిపల్ లయన్స్ క్లబ్ చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. సెక్రటరీగా గంగు రమేష్, ట్రెజరర్‌గా ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా కరుణసాగర్ రెడ్డి ఎన్నికయ్యారు. గడ్డపోతారం మున్సిపల్ లయన్స్ క్లబ్

గడ్డపోతారం మున్సిపల్ లయన్స్ క్లబ్ చైర్మన్‌గా ప్రకాష్ చారి బాధ్యతలు చేపట్టారు. ఉపాధ్యక్షులుగా పెంటేష్,




సెక్రటరీగా బాశెట్టిగారి శ్రీధర్, ట్రెజరర్‌గా దండే శ్రవణ్ ఎన్నుకోబడ్డారు.

## ప్రతిభ విద్యానికేతన్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 20,(సమయం న్యూస్) :** మండల కేంద్రమైన జిన్నారంలోని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ లో శనివారం సాంప్రదాయ పూల పండుగ బతుకమ్మ సంబరాలను విద్యార్థులు అధ్యాపకులు ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మను అందంగా అలంకరించి ఆటపాటలతో బతుకమ్మ ఉత్సవాలను ఆనందభరితంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి చరిత్ర వారసత్వానికి ప్రతీకలన్నారు. ప్రతిభా పాఠశాలలో విద్యార్థులునిర్వహించిన బతుకమ్మ సంబరాలు పలువురుని విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కోడంగల్‌లో బతుకమ్మ వేడుకలు





**కొడంగల్, సెప్టెంబర్,20-09(సమయం న్యూస్):** వికారాబాద్ జిల్లా కోడంగల్ జీసీపీఎస్ కోడంగల్, యూపీఎస్ చిట్లపల్లి పాఠశాలల్లో విద్యార్థులు ఈ రోజు ఆనందంగా బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. పాటలు పాడి, ఆడిన అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు వేణుగోపాల్, శ్రీమతి బనలక్ష్మి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఇటీవల భిక్నెల్లి గ్రామానికి చెందిన మృతి చెందిన కార్మికుల కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు.



**బోధన్. సెప్టెంబర్ 20. సమయం న్యూస్. :** బోధన్ మండలం భిక్నెల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికులు బగరే యాదవ్,బగరే బాలాజీ ఇద్దరు ఇటీవల కరెంటు స్తంభాలను గ్రామపంచాయతీ ట్రాక్టర్ పైన తీసుకు వస్తుండగా ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డీ మోహన్ రెడ్డి శనివారం సాయంత్రం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారికి బీజేపీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా స్తంభాలను GP కార్మికులతో తెప్పించారని వాస్తవంగా విద్యుత్ శాఖ కు సంబంధించిన కాంట్రాక్టర్ తన సొంత ఖర్చులతో తీసుకువచ్చి వారే వాటి స్తంభాలను నిలబెట్టి తగిన మరమ్మత్తులు చేయాల్సి ఉండగా వీరు గ్రామపంచాయతీ కార్మికులతో ఇట్టి కరెంటు స్తంభాలను ట్రాన్స్పోర్ట్ పనిని చేయించడం వలన వారు కరెంటు స్తంభాల ను తరలిస్తున్న ట్రాక్టర్ తిరగబడి మరణించడం చాలా బాధాకరమని ఇట్టి కుటుంబాలను విద్యుత్ శాఖ కు సంబంధించిన అధికారులు,ప్రభుత్వం,వారి ఇరు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. వారితో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కూరెల్ల శ్రీను శ్రీధర్,బోధన్ మండల రూరల్ అధ్యక్షులు సిర్ప సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శులు జంగం వెంకటేష్, దొనకంటి లక్ష్మారెడ్డి,మాజీ మండల అధ్యక్షులు రాజురే మనోహర్, మాజీ ప్రధాన కార్యదర్శి జిలకర ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ రాజన్న సీనియర్ నాయకులు లక్ష్మణ్ బూత్ అధ్యక్షులు బాబు,శివశంకర్,సదాశివ్,విజయ్ కుమార్,సుధాకర్,కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

# పాపిరెడ్డి కాలనీలో మన బస్తి బాట' కార్యక్రమం విజయవంతం.

- 106 డివిజన్ ప్రజలపై సుడిగాలి పర్యటన
- రవి యాదవ్ పర్యటనతో బిజెపి. టిఆర్ఎస్. కాంగ్రెస్ నేతల గుండెల్లో గుబుళ్ళు



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 20 సమయం న్యూస్.:** నియోజకవర్గం 106వ డివిజన్లోని పాపిరెడ్డి కాలనీలో ప్రజా సమస్యలపై మన బస్తి బాట కార్యక్రమం యొక్క 7వ రోజు విజయవంతంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఉదయం నుండి పాపిరెడ్డి కాలనీ చేరుకుని, గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పించిన తర్వాత వీధి వీధిగా ప్రజల సమస్యలను శనివారం సుడిగాలి పర్యటన చేసి తెలుసుకున్నారు.

ప్రజలు తెలిపిన ప్రధాన సమస్యలు తాగునీటి సమస్య: వారానికి ఒకసారే నీరు వస్తుందని, దీంతోపాటు ప్రజల పైన పెను భారం మోపడానికి వాటర్ బిల్లులు వసూళ్లు చేస్తున్నారని వాటర్ కమిటీపై చర్య తీసుకోవాలని ఆయనను ప్రజలు కోరారు. ప్రెషర్ చాలా తక్కువ వస్తున్నదని రవి యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు.డ్రైనేజీ సమస్య ప్రాంతాలలో డ్రైనేజీ పైపులు పూర్తిగా దెబ్బతిన్నాయని గత పది సంవత్సరాలు పరిపాలించిన పార్టీ నేతలలో అభివృద్ధి అవగాహన లేకపోవడంతో డ్రైనేజీలు. రోడ్లపై చెత్త కుప్పలు, రోగాలతో కాలనీ ప్రజలు దర్శనమిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో 106 డివిజన్ కార్పొరేటర్ ప్రజల కోసం పరిపాలన చేయడం లేదని. కేవలం ఓట్ల కోసమే రాజకీయం చేసి ప్రభుత్వ ఆస్తులను కాజేస్తున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే బీజేపీ. కాంగ్రెస్. టీఆర్ఎస్ పార్టీలలో సుడిగాలి పర్యటనలు చూసి గుండెల్లో దడ పుడుతున్న విషయం నాకు తెలిసిందని ఆయన పేర్కొన్నారు,

**వీధి దీపాలు లేక ప్రయాణికుల ఇబ్బందులు... విద్యుత్ స్తంభాలపై దీపాలు లేవు..**

స్కూల్ ప్రమాదం: గవర్నమెంట్ స్కూల్ దగ్గర స్ట్రీట్ రోడ్ ఓపెన్ డ్రైనేజీ వల్ల పిల్లలు జారిపడిపోయారు.

చెత్తాను చందానగర్ రైల్వే స్టేషన్ ట్రాక్ చుట్టూ కాలనీవాసులు వేస్తున్న జిహెచ్ఎంసి సిబ్బంది పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు, పెరిగిపోయిన సమస్యలతోప్రజలకు సమస్యలు వస్తున్నాయన్నారు.

రవి యాదవ్ హామీ ఇచ్చారు,ఈ సమస్యలన్నింటినీ తక్షణంగా జివిచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారం కోసం నేను నిరంతరం పని చేస్తానని తెలిపారు. బస్తీ బాట కార్యక్రమంలో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, స్వామీనాథ్, వెంకటరెడ్డి, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, సత్తి గౌడ్, నవీన్ గౌడ్, గడ్డ మహేష్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, ప్రేమ్, స్వామి ముదిరాజ్, శివాజీ, సుమన్, రాజు గౌడ్, జంగయ్య, బాలరాజు, శంకర్, అనిల్ యాదవ్, మున్నా, రాజు గౌడ్, వెంకట్, కృష్ణ, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 6 లోపు మైనార్టీలు దరఖాస్తులు సమర్పించాలి

- జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్

**ఖమ్మం, సెప్టెంబర్ 20 : ( సమయం న్యూస్ )** మైనారిటీల కొరకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన, రేవంతన్న కా సహారా పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ పథకాల క్రింద అందించనున్న సహాయం కొరకు జిల్లాలోని అర్హులైన మైనార్టీ మహిళలు, ఫకీర్, దూదేకులు అక్టోబర్ 6 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ముహమ్మద్ ముజాహిద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం క్రింద వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాథలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కొరకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు సహాయం, రేవంతన్నా కా సహారా పథకం క్రింద ఫకీర్, దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కొరకు ఒక్కొక్కరికి లక్ష గ్రాంట్ అందజేయనున్నట్లు, ఇతర వివరాలకు 9704003002 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## త్రాగునీటి కోసం రోడ్డు ఎక్కిన ఖడ్గం గ్రామ ప్రజలు



**బోధన్. సెప్టెంబర్ 20. సమయం న్యూస్.:** ఈరోజు బోధన్ మండలంలోని ఖండ్‌గాం గ్రామ ప్రజలు త్రాగు నీటి సమస్య గురించి వారు ఫిల్టర్ వాటర్ బాటిల్ లను పట్టుకుని గ్రామ ప్రజలు రోడ్డు పై నిరసన తెల్పడం జరిగింది . ఈ సందర్భంగా గ్రామ యువకులు మిసాలే నాగేష్ మాట్లాడుతు బోధన్ మండలం లోని ఖండ్‌గాం, భిక్నెల్లి, సిద్ధాపూర్ గ్రామాల్లో ప్రజలకి త్రాగు నీటీ సమస్య ఉండడం తో వేరే ఊరికి వెళ్ళల్సిన పరిస్థితి వచ్చింది అని వారు అన్నారు, అదే విదంగా గ్రామానికి పక్కనే మంజీర నది ఉండి కూడా గ్రామంలో త్రాగు నీళ్ళు దొరకని పరిస్థితి వచ్చింది అని అయన అన్నారు అలాగే కొప్పర్గ వెళ్లాలంటే రోడ్డు సరిగ్గా లేకపోవటం,ఖండ్‌గాం నుంచి కల్దుర్కి వెళ్లి నీళ్లు తేవటానికి వెళ్లాలంటే ఐదు కి.మీ దూరం , వెళ్లి రావాలంటే పది కి.మీ బైక్ ఉన్న వాళ్ళు బైక్ పైనా కల్దుర్కి వెళ్లి రావాలంటే వారికి కూడ సమస్యగ మారింది, బైక్ లేని వాళ్ళు ఎ విందంగా తెచ్చుకుంటారు, అని వారు అన్నారు, బోర్ నీళ్లు తాగడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి అని అయన అన్నారు. కావున అధికారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగు నీటీ సౌకర్యం కల్పించాలని కోరారు లేని పక్షంలో ఖండ్‌గాం, భిక్నెల్లి, సిద్ధాపూర్ గ్రామ ప్రజలు అందరూ కలిసి రోడ్ల పైన వచ్చి ఆందోళన కార్యక్రమలు చేపడతాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఖండ్‌గాం గ్రామ ప్రజలు మరియు భిక్నెల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చందాపూర్ పాఠశాలలో ముందుస్తు బతుకమ్మ సంబరాలు.



**తొగుట సెప్టెంబర్ 20 (సమయం న్యూస్) :** మండలం లోని చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల లో ఈరోజు ముందస్తు దసరా, బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగింది ఇందులో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రమ్య, స్వర్ణలత విద్యార్థుల తల్లులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గరిపల్లి సిద్దేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులకు పండుగ విశిష్టతను తెలియజేయడం జరిగింది అలాగే సెలవుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారి తల్లిలకు తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాంబాబు, నగేష్, రాజలింగం, అరుణ శ్రీ, గంగ పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవ నిర్వాహకులతో బోధన్ పోలీస్ స్టేషన్ సమీక్ష.



**బోధన్. సెప్టెంబర్ 20. సమయం న్యూస్. :** శనివారం ఉదయం బోధన్ పట్టణంలోని దసరా పండుగ సందర్భంగా దుర్గామాత ఉత్సవాల కమిటీతో బోధన పట్టణ పోలీస్ స్టేషన్లో ఏసిపి శ్రీనివాసరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఈ నవరాత్రులలో %ఐ. జీ% లకు పరిమిషన్ లేదని. రూల్స్ అతిక్రమించి ఎవరైనా %ఐ. జీ% లు పెడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఉత్సవ్ కమిటీ సభ్యులు అందరూ కూడా పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ, ఎస్సైలు అబీబ్ ఖాన్, మనోజ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

21-09-25 Samayam_Layout 1 9/21/2025 3:13 AM Page 8



## తొగుట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంప్.

**తొగుట సెప్టెంబర్ 20 (సమయం న్యూస్) :** "ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం ( స్వస్తి నారి సశక్త పరివార్ ) లో భాగంగా సోమవారం రోజున మన తోగుట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగనుంది అని మండల వైద్యాధికారి డాక్టర్ రాధాకిషన్ తెలిపారు. ఈ శిబిరంలో

1. చర్మవ్యాధి నిపుణులు
2. చిన్న పిల్లల వైద్య నిపుణులు
3. కంటి వైద్య నిపుణులు
4. గైనకాలజిస్ట్
5. చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు

అందుబాటులో ఉంటారు. కావున మన తోగుట మండల ప్రజలు 12:30 గంటల లోపు ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ వెంట ఆధార్ కార్డ్ తప్పనిసరి తీసుకురావాలని తెలియజేశారు.

## తెలంగాణ జన సమితి రాష్ట్ర కమిటీ సమావేశం



**ఖమ్మం సెప్టెంబర్ 20 : ( సమయం న్యూస్ )** తెలంగాణ జన సమితిరాష్ట్ర పార్టీ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించగా , ఈ సమావేశానికి అన్ని జిల్లాల జిల్లా అధ్యక్ష , కార్య దర్శులు , ముఖ్య కార్యకర్తలు లు హాజరయ్యారు. కాగా ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా నుంచి జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శిజంగిపల్లి రవి లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాబోవు కాలంలో పార్టీ నిర్మాణం , తెలంగాణ ఉద్యమ కారుల తరఫున వారి సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పాత్ర, జిల్లా ఇన్చార్జిల పాత్ర గురించి, ప్రధానంగా చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గురించి ఈసారి అన్ని జిల్లాలలో సన్నాహక సదస్సులు నిర్వహించాలని తీర్మానించటం జరిగింది స్థానిక ఎన్నికలలో పోటీ అనే అంశంపై చర్చ గోష్టి జరిగింది. ఈ చర్చలో ప్రొఫెసర్ కోదండరాం పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

## విద్యార్థుల లక్ష్యసాధనకై అడుగులు వేయాలి

- ప్రధాన ఉపాధ్యాయులు పద్మాబాయి



**కోస్గి మండలం(మున్సిపాలిటీసెప్టెంబర్,20-09(సమయం న్యూస్) :** విద్యార్థుల లక్ష్యసాధనకై అడుగులు వేయాలని ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాబాయి అన్నారు. నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గి లో శనివారం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల సమావేశములో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల నాణ్యమైన విద్య తోపాటు సృజనాత్మకతను పెంపొందించాలని,విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు తో పాటు తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. దసరా సెలవులలో విద్యార్థులు సెల్ ఫోన్లు వాడకుండా చూడలిస్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ మాత పెద్ద మమ్మద్ మౌలానా మాట్లాడుతూ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో మాతృభాషలో విద్యాబోధన చేయించినట్లయితే ఉన్నత స్థానాలు చేరుకోగలుగుతారని తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి రాష్ట్ర స్థాయిలో మరియు ఉమ్మడి జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. ఇదే విధంగా పాఠశాలలో మంచి ఫలితాలను తీసుకురావాలని విద్యార్థులను, తల్లిదండ్రులను కోరారు. ఈ సమావేశాములో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాడవాడల్లో పూల బతుకమ్మలు. అంబరాన్నంటే సంబరాలు.

- సగర బతుకమ్మ పోస్టర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు.



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 20:సమయం న్యూస్. ప్రతినిధి కే.బీ. రాజు. :** తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24 వ తేదీన హైదరాబాద్ ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ లో నిర్వహించనున్న సగర మహిళా బతుకమ్మ ఉత్సవాల పోస్టర్ ను రాష్ట్ర మంత్రులు ధనుసరి అనసూయ (సీతక్క), కొండా సురేఖ, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగరలు ఆవిష్కరించారు. తెలంగాణ సగర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో సగర మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగడపల్లి పల్లవి సగర, కోశాధికారి సూర జయమ్మ సగర, మణికొండ సగర మహిళా సంఘం అధ్యక్షురాలు సునీత సగర, సభ్యులు రోజా సగర, నిర్మల సగర తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) 2005 ను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి

- రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.










**వికారాబాద్, సెప్టెంబర్,20-09(సమయం న్యూస్) :** శనివారం కలెక్టరేట్లోని సమావేశము హాలు నందు సమాచార హక్కు చట్టం-2005 పై పిఐఓ లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, సమాచార హక్కు చట్టం కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస రావు, అయోధ్య రెడ్డి, మెహసిన పర్వీన్, వైష్ణవి మేర్ల జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కమిషనర్ ఆఫ్ పోలీస్ నారాయణ రెడ్డి,, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సు-ధీర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో 137 సమాచార హక్కు చట్టం ద్వారా తక్కువ దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని, ఇదే విధంగా కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 17000 దరఖాస్తులను పరిష్కరించి జిరో గా చేయాలనే ఉద్దేశ్యం తో జిల్లాలో పర్యటిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 1 లక్ష 50 వేల మంది రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడుగుతున్నారని తెలిపారు. దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని హార్డ్, సాఫ్ట్ కాపీ లేదా నేరుగా చూడడం ద్వారా పొందవచ్చుని, తెల్ల రేషన్ కార్డ్ దారుడు ఉచితంగా సమాచారాన్ని పొందగలరని, ఇతరులు 10 రూపాయల కోర్ట్ ఫీ ద్వారా సమాచారాని చెల్లించి సమాచారం పొందవచ్చని అన్నారు. 4(1 బి) ప్రకారం పౌర సేవలు ఏ సమయంలో అందించాలి, అధికారుల వివరాలను తెలిపే సైన్ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, జిల్లా సమాచారాన్ని చట్టం ద్వారా పొందే హక్కు కలిగి ఉందని, వెబ్ సైట్ లో చట్టానికి సంబంధించిన సంపూర్ణ సమాచారం అందుబాటులో ఉ ంటుందని. 6(1) క్రింద దరఖాస్తు దారుడు కోరిన సమాచారం అందించాలని, ప్రతి కార్యాలయంలో పి ఐ ఓ, ఏ పి ఐ ఓ లు దరఖాస్తులు స్వీకరించి సమాచారం అందించాలని, పబ్లిక్ అడిగిన సంచారం అందించాలని, తెల్ల రేషన్ కార్డు గ్రామ సమాచారం అడిగి నప్పుడు సున్నా, మండల సమాచారం అడిగినప్పుడు 5 రూపాయలు చెల్లించ వచ్చని తెలిపారు. ఆర్టిఐ చట్టం పై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని లక్ష్యంగా ఆర్టిఐ కమిషన్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు , బాధ్యతలు చట్టపరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. పిఐఓ ఇచ్చిన సమాచారం సంతృప్తి చెందని పక్షంలో ఫస్ట్ అప్పిలేట్ అథారిటీ సంప్రదించేలా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం చట్టంపై పిఐఓ,ఏపిఐ లకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచేందుకు సమాచార హక్కు చట్టం 2005 చాలా దోహదం చేస్తుందని రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో పిఐఓ లకు ఆర్టిఐ చట్టంపై కల్పిస్తున్న ఈ అవగాహన కార్యక్రమం చాలా ముఖ్యమైనదని జిల్లాలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర సమాచార కమిషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఆర్టిఐ చట్టం పై ప్రతి ఒక్క అధికారి పూర్తి అవగాహన పెంపొందించుకొని ఆర్టిఐ మార్గదర్శకాల ప్రకారం అధికారులు స్పందించి దరఖాస్తుదారుకు పారదర్శకంగా సమాచారాన్ని అందించాలని అన్నారు. ఈరోజు జిల్లాలో పెండింగ్ లో గల 137 ఆర్.టి.ఐ ఆప్పీల్ కేసులను కలెక్టరేట్ లో రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషన్ ప్రత్యేకంగా హియరింగ్ నిర్వహించి పరిష్కరించనున్నదని తెలిపారు. జిల్లాలో ఆర్టిఐ దరఖాస్తులు పెండింగ్లో లేకుండా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహసిన్ పర్వీన్, దేశాల భూపాల్, బి.అయోధ్య రెడ్డి, వైష్ణవి మెర్ల లు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ప్రజల్లో తీసుకుని వెళ్ళేందుకు వారదులుగా ప్రభుత్వ అధికారులు సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టం పై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని అన్నారు. 2005 లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా,ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం సెక్షన్ 21,22 ప్రకారం ఆర్టిఐ కమిషన్ చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు. 2 సంవత్సరాల పైగా ఆర్టిఐ కమిషన్ లేని కారణంగా సుమారు 17000 పైగా కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తగు వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలు లో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోస్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారతదేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళ నలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. సెక్షన్ 81(%ఐ%) ప్రకారం వ్యక్తిగత సమాచారం మాత్రమే ఇవ్వవద్దని, దీనిని దుర్వినియోగం చేయవద్దని అన్నారు. మన దేశంలో తెలంగాణ రాష్ట్రం సమాచార హక్కు చట్టం అమలులో మొదటి స్థానంలో ఉ ండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం సంబంధించి జిల్లా లో పెండింగ్ ఉన్న137 కేసులను కమిషన్ సభ్యులు జిల్లా సమీకృత కార్యాలయ భవనంలో పరిశీలించి పరిష్కరించారు ముందుగా కల్లెక్ట్రేట్ కార్యాలయ ఆవరణలో రాష్ట్ర ప్రధాన కమీషనర్లు పోలీస్ గౌరవ వందనము స్వీకరించి, తదనం తరము మొక్కలు నాటి నీళ్ళు పోశారు. ఈ సమావేశంలో పి ఐ ఓ లు, ఏపి ఐ ఓ లు, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఫస్ట్ అప్పిలేట్ అధికారులు, తహసిల్దార్లు, పోలీస్ అధికారులు సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందూర్ స్కూల్లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు.




**బోధన్. సెప్టెంబర్ 20. సమయం న్యూస్. :** శనివారం ఉదయం బోధన అచ్చనపల్లి లో గల ఇందూర్ హైస్కూల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ M. E. O నాగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆడారు . ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ. ఇందూర్ స్కూల్లో ప్రతి సంవత్సరం దసరా సందర్భంగా బతుకమ్మ సంబరాలు భక్తిశ్రద్ధలతో జరుపుతామని తెలిపారు. పిల్లలకు మన పండగల యొక్క శత విశిష్టతలను తెలియపరిచే బాధ్యత మనపై ఉందని వివరించారు. ఈ సందర్భంగా బోధన్ మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ. తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాన్ని భావితరాలకు అందించడం గొప్ప విషయము అని ఆయన అన్నారు . మన ఆచార్య వ్యవహారాలు లను విద్యార్థులకు అందించే ఈ సంబరాలను కనువిందుగా నిర్వహించిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయునులు ఉ త్సాహంగా రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి కనుల పండగ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ ట్రాన్స్పోర్ట్ బోధన విభాగం మేనేజర్ శ్రావణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేఎస్ రామారావు, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జ్ శ్రీమతి స్వాతి పాల్గొన్నారు

## ప్రపంచ స్వచ్ఛతా దినోత్సవం సందర్భంగా నేతాజీ నగర్ కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు.

- బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 20 సమయం న్యూస్ .:** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో కమిటీ హాల్ ఓపెన్ మోరి నాలలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతూ ప్రజలు సమీప కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తెలిపారు. జిహెచ్ఎంసి సిబ్బంది సహాయంతో కాలువల నాలాని దగ్గరుండి శు భ్రం చేయించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రబలుతున్న వ్యాధులన్నీ మన పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వలనే. కాబట్టి కాలనీలోని ప్రతి కుటుంబం తమ బాధ్యతగా తీసుకొని తమ ఇంటిని పరిసరాలను కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. వర్షాలు అధికమైనందున వ్యాధులు కూడా అధికమవుతాయని. కాలనీ ప్రజలు వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు..

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చెయ్యాలి

**● జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**భద్రాది కొత్త గూడెం, సెప్టెంబర్ 20 : ( సమయం న్యూస్ ):** ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలను సమీక్షించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వం ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు ప్రతి కేసును పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ సూపర్డెంట్ హనుమంతరావు, కార్యాలయ సిబ్బంది, కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లక్ష్మీ బాయి, చాట్ల రవికుమార్, లకావత్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలు



**కోస్గి మండలం(మున్సిపాలిటీ)సెప్టెంబర్,20-09(సమయం న్యూస్) :** నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి సద్దుల బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటేశ్వరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు కలిసి రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిక వైభవానికి చిహ్నంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించుకుంటున్నామని అన్నారు. విద్యార్థులలో సృజనాత్మక, సాంస్కృతిక, ఆచార వ్యవహారాల పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోదం చేస్తాయని అన్నారు. పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం విద్యార్థులు బతుకమ్మ సంబరాలను నిర్వహించుకోవడం ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రాజేందర్ రావ్, ప్రశాంతి, గీతా లక్ష్మి, శశిరేఖ, సబితా, అలివేలమ్మ, వసంత, కళ్యాణి, లక్ష్మి, సునీత, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొడకంచి ఆదినారాయణ స్వామి ఆలయాన్ని దర్శించిన సంగారెడ్డి అదనపు కలెక్టర్ మాధురి



**పటాన్ చెరు, జిన్నారం, సెప్టెంబర్ 20(సమయం న్యూస్) :** జిన్నారం మండలం కొడకంచిలోని శ్రీ ఆదినారాయణ స్వామి ఆలయాన్ని శనివారం సంగారెడ్డి అదనపు కలెక్టర్ శ్రీమతి మాధురి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల తహసిల్దార్ దేవదాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, గ్రామ సెక్రటరీ ఉమామహేశ్వర్, ఆలయ కమిటీ చైర్మన్ రామోజీరావు, జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. దర్శనానికి విచ్చేసిన అదనపు కలెక్టర్ మాధురి ఆలయ పరిసరాలను పరిశీలించి, ఆలయ అభివృద్ధికి అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. అధికారులు ఆలయానికి విచ్చేసి స్వామి దర్శించుకోవడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# జిజ్ఞాస హైస్కూల్ లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు.




**రాయపోల్,సెప్టెంబర్ 20:** గజ్వేల్ జిజ్ఞాస హై స్కూల్ లో శనివారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల చీరలు ,డ్రెస్సులు ధరించి బతుకమ్మలతో పాల్గొని వేడుకను మరింత అందంగా తీర్చిదిద్దారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు సమూహాలుగా పాటలు పాడుతూ, చుట్టూ తిరుగుతూ బతుకమ్మలు ఆడారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి తెలంగాణ సాంప్రదాయాలు, బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించారు.

# బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్లో శాంతి కమిటీ సమావేశం.



**బోధన్. సెప్టెంబర్ 20. సమయం న్యూస్. :** శనివారం సాయంత్రం బోధన రూరల్ పోలీసులు స్టేషన్లో దసరా పండుగ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ శాంతి సమావేశం. భోజనం ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కూడా ప్రజలు భక్తిశ్రద్ధలతో శాంతి శాంతియుత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని కోరారు. ఎవరో కూడా డీజే లను ఉపయోగించవద్దని తెలిపారు. ఎవరైనా రోజున అధికమించి డీజే ఏర్పాటు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, బోధన్ ఎంపీడీవో, బోధన్ ఎలక్ట్రిసిటీ ఏఈ. రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**● మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్**



**మద్దూరు మండలం, సెప్టెంబర్,20-09(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రోజు కోయిల్ కొండ నుండి మద్దూరు కి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దూరు పోలీసులు దాడులు నిర్వహించి మద్దూరు మండల శివారులో ఇసుక టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించే విచారించగా. దుప్పటి గట్టు గ్రామానికి చెందిన టిప్పర్ No.TS06 UC 0691 ఓనర్, డ్రైవర్ శ్రీనివాస్ రెడ్డి అక్రమంగా ఇసుక తరలిస్తున్నందున అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణకై త్వరితగతిన భూసేకరణ

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**నిజామాబాద్, సెప్టెంబర్ 20( సమయం న్యూస్).** జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో భూసేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను ఆయా జిల్లాల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం, ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు, మార్కెట్ రేటు, భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాలు తదితర విషాయల గురించి సీ.ఎస్ కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సీ.ఎస్ సూచించారు. ఇప్పటికే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని, అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి భూసేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు.



భూసేకరణ కోసం అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని, పనులు చేపట్టేందుకు కాంట్రాక్ట్ ఏజెన్సీలు కూడా సమాయత్తం అయి ఉన్నందున భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు. ఆయా సెక్షన్ల పరిధిలో ఎంత పని పూర్తయ్యింది, ఇంకా ఎంత మిగిలి ఉంది, ఎక్కడ పెండింగ్ ఉంది అన్నది పరిశీలన జరుపుతూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేందుకు వీలుగా అవసరమైన భూమిని సేకరించి నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని అన్నారు. అటవీ భూముల సేకరణకు సత్వర అనుమతుల విషయంలో ప్రత్యేక చొరవ కనబర్చాలని సూచించారు. భూ సేకరణ ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే 74 హెక్టార్ల భూమి కి సంబంధించి అవార్డు ప్రక్రియ పూర్తయ్యిందని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. కోర్టు స్టే కారణంగా మరో 19.3 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియ నిలిచిందని, ఇటీవలే కోర్టు స్టే తొలగినందున సత్వరమే భూసేకరణను పూర్తి చేస్తా మని అన్నారు. వీడియో దనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ డీ-సెక్షన్ పర్యవేక్షకులు శ్రీని వాస్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రాం నగర్ లో ఎమ్మెల్యే,మేయర్, కమిషనర్ పర్యటన

**● రోడ్డు వెడల్పు,సైడ్ డ్రైనేజీ పరిశీలన**



**హన్మకొండ సెప్టెంబర్20( సమయం న్యూస్). :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 52 వ డివిజన్ రాం నగర్ (పోలీస్ పరేడ్ గ్రౌండ్ వెనకాల)లో గౌరవ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు,నగర కమిషనర్ శ్రీ చాహత్ బాజ్ పాయ్ గారు పర్యటించారు. పోలిస్ పరేడ్ గ్రౌండ్ పక్క నుంచి చాలా కాలనీలకు అనుసంధానంగా ఉండే రోడ్డు కొరకు నిర్మాణం,సైడ్ డ్రైనేజీ మరియు వేడెల్పు కార్యక్రమం పై క్షేత్ర స్థాయిలో కాలనీలో పర్యటిస్తూ పరిశీలించారు.

# వీధి అమ్మకందారులకు చేయూతనివ్వడం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ సెప్టెంబర్20 (సమయం న్యూస్) :** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వీధి అమ్మకందారులకు తోపుడు బండ్లు పంపిణీ చేసి చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. టర్న్ రౌండ్ గ్లోబల్ సర్వీసెస్ నిర్వాహకులు అరవింద వెంకట్ కొత్తపల్లి సహకారంతో కరీంనగర్ రోటరీ ఆధ్వర్యంలో 30 మంది పేద వీధి అమ్మకందారులకు తోపుడుబండ్లను, నలుగురు దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. కళాభారతి ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వనిధి యోజనలో భాగంగా జిల్లాలో అనేకమంది వీధి అమ్మకం ద్వారులకు గుర్తింపు లభించిందని తెలిపారు. వీధి అమ్మకందార్లకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనివ్వడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ రామ్ ప్రసాద్, చైర్మన్ రమేష్ వంగల, పిడిజె డి.కె.ఆనంద్, ఏడీజే వెంకట కిషన్, జిల్లా అధ్యక్షులు పసుల తిరుపతి, కార్యదర్శి పవన్ కృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం.

- మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్.



**హైదరాబాద్ సెప్టెంబర్20(సమయం న్యూస్). :** శనివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాంగోపాల్ పేట డివిజన్ లోని కాచి బౌలి, నల్లగుట్ట, జూలమ్మ టెంపుల్ తదితర ప్రాంతాల్లో ఇండ్లలోకి వర్షపునీరు చేరి సామాగ్రి తడిసిపోయి తీవ్రంగా నష్టపోయిన వారికి అండగా నిలవనున్నట్లు తెలిపారు. ఈ నెల 21 వ తేదీన ఉదయం 9.00 గంటల నుండి ఆయా ప్రాంతాలలో 1500 బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బియ్యం, పప్పు, నూనె తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు సిద్ధం చేశారు. బాధిత కుటుంబాలకు సరుకుల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ లు కొలన్ లక్ష్మి, కుర్మ హేమలత, టి. మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి, అత్తిలి అరుణ గౌడ్, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, కొలన్ బాల్ రెడ్డి, ఆకుల హరికృష్ణ, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, లక్ష్మీపతి, ప్రవీణ్ రెడ్డి, ఏసూరి మహేష్, శ్రీహరి, నాగులు, సురేష్ గౌడ్, కిషోర్, ఖలీల్, అశోక్ యాదవ్, పీయూష్ గుప్తా, కట్టా బలరాం, శేఖర్, గోపిలాల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

### 24 న పీపుల్స్ ప్లాజా లో బతుకమ్మ

ఈ నెల 24 వ తేదీన పీపుల్స్ ప్లాజాలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ ల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా నేతలతో కలిసి నియోజకవర్గ ముఖ్య నాయకుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని పూజించే పండుగ, మహిళలు జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ, మాజీ కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయిచంద్, సుశీలారెడ్డి, సుమిత్రానంద్, శ్రీదేవి, రజితా రెడ్డి, నిర్మల తదితరులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తో ప్రత్యేకంగా సమావేశమై బతుకమ్మ ఏర్పాట్లపై చర్చించారు.

# మరింత పారదర్శకంగా MPLAD నిధుల వ్యయంపై ఈ-సాక్షి పోర్టల్




**హైదరాబాద్, సెప్టెంబర్ 20( సమయం న్యూస్):** పార్లమెంటు సభ్యులకు కేంద్ర ప్రభుత్వం అందచేస్తున్న నియోజక అభివృద్ధి నిధుల కేటాయింపు, పథకాల అమలు, వ్యయం (స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులు ) తదితర వివరాలను సామాన్య ప్రజలు తెలుసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఈ-సాక్షి అనే పోర్టల్ ప్రవేశ పెట్టింది. ఎంపీ లకు అందచేస్తున్నMPLAD నిధుల వినియోగంపై మరింత పారదర్శకత ఉండేందుకుగాను భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ-సాక్షి నిర్వహణా తీరుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో MPLAD పై జోనల్ శిక్షణాకార్యక్రమం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగింది. కేంద్ర ప్రభుత్వ గణాంక, ప్రణాళిక అమలు మంత్రిత్వశాఖ సహకారంతో నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో, దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అధికారులతో పాటు, తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్య ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిలాడ్స్ పథకానికి సంబంధించిన ఇ- సాక్షి పోర్టల్ అన్ని వివరాలను, అధికారులకు ప్రత్యేక్ష శిక్షణ తెలియచేసారు. MPLAD కింద మంజూరు చేసిన పనులు, వాటి పురోగతి, నిధుల వ్యయం తదితర అంశాలను పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ సిస్టమ్ (PFMS) ద్వారా మ్యాపింగ్ చేయడం, తద్వారా సంబంధిత అధికారులు డిజిటల్ ప్రక్రియలను మరింత మెరుగ్గా అవగాహన చేసుకోవడంతో పాటు, సందేహాలను వెంటనే పరిష్కరించే అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర ప్రణాళికా శాఖ డైరక్టరు రూఫస్ దత్తం తెలిపారు. ఈ వర్క్ షాప్ కు గణాంకాలు మరియు ప్రణాళిక అమలు మంత్రిత్వశాఖ అడిషనల్ సెక్రటరీ పూజాసింగ్ మండోల్, డిప్యూటీ డైరక్టర్ జనరల్ జోసెఫ్ లు హాజరై తగు శిక్షణను అందచేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక అమలు మంత్రిత్వశాఖ అధికారులు మరియు రాష్ట్ర ప్రణాళికాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా

- రఘురామ ఉయ్యాలో బతుకమ్మ పాట కలెక్టర్
- సాంస్కృతిక సారధి కళాకారుడు మదన్ ని అభినందించిన కలెక్టర్



**మెదక్ సెప్టెంబర్ 20( సమయం న్యూస్) :** శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు రూపొందించిన బతుకమ్మ పాటను కలెక్టర్ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణలో అందరికి ఇష్టమైన పండుగ బతుకమ్మ. బతుకమ్మ పాటల్లో తెలంగాణ భాష తియ్యదనం ఉంటుంది.ఎంతో అద్భుతంగా . ఈ పాటకు రచన, గానం, దర్శకత్వం, మదన్ వ్యవహరించడం జరిగిందని. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉందని, లిరిక్స్,సింగర్, యాక్టర్స్, మ్యూజిక్, కొరియోగ్రాఫర్, డ్రోన్, అందరూ చాలా బాగా నటించారని కొనియాడారు.

# తెలంగాణలో 10 పార్టీలకు నోటీసులు గుర్తింపు రద్దు హెచ్చరిక

**హైదరాబాద్, సెప్టెంబర్ 20,( సమయం న్యూస్).:** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుధర్షన్‌రెడ్డి రాష్ట్రంలో నమోదైన 10 గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు (%=ఖ్రాం%) షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వాటి కార్యకలాపాలపై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ, అక్టోబర్ 10లోపు సమాధానం ఇవ్వకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. శనివారం జారీ చేసిన ప్రకటనలో (మెమో నెం. 732/Elecs.D/2025-64) ఆయన తెలిపారు. సెప్టెంబర్ 19న ఎన్నికల సంఘం (%వావ్వతీ చీశీ. 56/2025ఇచ్చిన ఆదేశాల మేరకే ఈ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను నోటీసులు అందజేయాలని, జాతీయ%-%స్థానిక పత్రికలలో ప్రచురణతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.నోటీసులు అందుకున్న పార్టీలు ఇవి: బహుజన రాష్ట్రమ్ సమితి (హైదరాబాద్), ఇండియన్ రక్షక నాయకుడు పార్టీ (నారాయణపేట), జై మహా భారత్ పార్టీ (జోగులాంబ గద్వాల్), జై స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి), మజ్లిస్ మార్కజ్-ఏ-సియాసీ పార్టీ (హైదరాబాద్), నవ ప్రజా రాజ్యం పార్టీ (ఆదిలాబాద్), న్యూ ఇండియా పార్టీ (పెద్దపల్లి), ప్రజా స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి), శ్రమజీవి పార్టీ (మేడ్చల్-మల్కాజిగిరి), తెలంగాణ ఇంటి పార్టీ (నల్గొండ).సంబంధిత అధికారులు నిర్దిష్ట ఫార్మాట్‌లో సవివరమైన నివేదికలు తయారు చేసి, ఈ పార్టీలు కొనసాగించాలా లేదా గుర్తింపు రద్దు చేయాలా అన్న దానిపై స్పష్టమైన సిఫారసులు ఇవ్వాలని సీఎస్ఈఓ ఆదేశించారు.ఈ నివేదికలు తప్పనిసరిగా అక్టోబర్ 10, 2025లోపు సమర్పించాలని, ఆ తర్వాత ఎన్నికల సంఘానికి పంపించనున్నట్లు పేర్కొన్నారు.

# ఆచరణాత్మక ప్రణాళిక బద్ధంగా విద్యా బోధన పై దృష్టి సారించండి.

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.



**ఆదిలాబాద్ సెప్టెంబర్ 20(సమయం న్యూస్).**

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక సంక్షేమ, గురుకుల, మోడల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లతో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించి మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశం లో dieo గణేష్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధించేందుకు ఆచరణాత్మక ప్రణాళిక బద్ధంగా ,విద్యా బోధన పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మొదటి సంవత్సరం అడ్మిషన్లు, యుడైస్, ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం, గత సంవత్సరం ఫలితాల పై సమీక్ష ,అలాగే 2025-26 విద్యా సంవత్సరం కు గాను మంచి ఫలితాలు సాధించడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయడానికి కార్యోన్ముఖులు కావాలని అన్నారు. సమాజంలోని పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నమ్మి ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించారని, వారి ఆశలను వమ్ము చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాబోధన జరగాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ప్రతి కళాశాలలో వారం వారం స్లిప్ టెస్ట్ లు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా విద్య బోధన జరగాలని అన్నారు. ఆ తర్వాత నెలవారి పరీక్షలు, త్రైమాసిక పరీక్షలు, అర్ధ వార్షిక పరీక్షలు, ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల యొక్క ప్రతిభ ను వెలికి తీయాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు విద్యార్థుల ఫేసియల్ రికగ్నిషన్ సిస్టం పూర్తికాని కళాశాలలో ప్రతి ప్రిన్సిపల్ ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని అన్నారు అలాగే విద్యార్థుల యుడైస్, అపార్, పెన్ నంబర్లను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఏవేని సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని అన్నారు.ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉంటామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాదవ్ గణేష్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలకు సంబందించిన ప్రిన్సిపల్స్ వారి వారి కాలేజి లో విద్యార్థుల సంఖ్య, గైర్హాజర్, ఎంతమంది అడ్మిషన్ తీసుకున్న వివరాలను అడిగి తెలుసుకొని, విద్యార్థులు కళాశాలలకు రాకపోతే హోమ్ విసిట్ చేయాలనీ, ప్రతీ రోజూ స్టడీ అవర్స్ ABCD గ్రూపు లుగా ఏర్పాటు చేసి ప్రతిభావంతులు గా తీర్చిదిద్దాలని అన్నారు.

# పాత పెన్షన్ ను అమలు చేస్తున్న ఝూరండ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు

## ఎన్. ఎం. ఓ.పి. ఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ




**రాంచీ సెప్టెంబర్20( సమయం న్యూస్). :** ఈరోజు జారండ్ రాష్ట్రంలోని నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ ఆధ్వర్యంలోని ఝూరండ్ ఆఫీసర్స్ టీచర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఝూరండ్ సిపీఎస్ యూనియన్) ఝూరండ్ సిపీఎస్ యూనియన్ విక్రాంత్ అధ్యక్షతన ఉద్యోగ ఉపాధ్యాయుల కర్మచారి సంపర్క్ మహా సమ్మేళన్ భారీ బహిరంగ సభ రాంచి స్కూల్ గ్రౌండ్ లో జరిగింది .ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎన్.ఎం.ఓ.పి.ఎస్ సెక్రటరీ జనరల్ స్థిత ప్రజ్ఞ , జారండ్ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు దీపక్ బీరువా, ఉన్నత టెక్నికల్ విద్యాశాఖ మంత్రి సుదివ్య కుమార్ లు, ఝూరండ్ రాజ్యసభ ఎంపీ మహెూవా మాజీ లు మరియు ఉద్యోగ ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సభలో జారండ్ రాష్ట్రంలో ఎన్. ఎం.ఓ.పి.యెస్ ఆధ్యర్యంలో కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానము ను 2022లో రద్దు చేసి, నేడు కూడా పాత పెన్షన్ విధానాన్ని అవలంబిస్తున్న రాష్ట్రం. ఈ సభలో ఎన్ఎంఓపిఎస్ సెక్రటరీ జనరల్ స్థిత ప్రజ్ఞ జారండ్ మంత్రివర్యులు సుదివ్య కుమార్ దీపక్ బీరువా మహెూ మాజీ చేతుల మీదుగా ఇటీవల రిటైర్ అయిన సిపీఎస్ లో ఉండి పాత పెన్షన్ లోకి మారిన ఉద్యోగులకు, పాత పెన్షన్ విధానాన్ని తీసుకుంటున్న పెన్షన్ పేమెంట్ ఆర్డర్లను ఇచ్చి మంత్రుల చేత సన్మానం చేశారు. ఈ సందర్భంగా స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ ' వచన్ దియాతో జాన్ బలే హీ చలిజాయే వచన్ న చోడే ' అన్న విధంగా ఒక్కసారి వాగ్దానం చేస్తే ప్రాణం పోయినా పర్వాలేదు కానీ మాట మాత్రం తప్పొద్దు అన్న విధంగా ముఖ్యమంత్రి గా. హేమంత్ సొరేన్ గారు ఇదే ఎన్ఎంఓపిఎస్ సభలో వచ్చి పాత పెన్షన్ అమలు చేస్తామని మాట ఇచ్చి అమలు చేసి నేడు రిటైర్ అయిన సి.పి. యెస్ ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేసి సన్మానించి వారికి పెన్షన్ పేమెంట్ ఆర్డర్లు ఇవ్వడం అనేది చారిత్రాత్మకమని ,సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు రుణపడి ఉంటారని అన్నారు. పద్మ శ్రీ ముఖుంద్ నాయక్ పాటలకు ఉద్యోగ ఉపాధ్యాయులు నృత్యం చేస్తూ ఆనందోత్సవలతో సభ జరిగింది. అదేవిధంగా జారండ్ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు, మినిమం అస్యూర్ కెరీయర్ ప్రోగ్రెషన్ మిగతా సమస్యలను సకాలంలో పరిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభ లో ఝూరండ్ సిపీఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉజ్వల్ తివారి ఎన్. ఎం.ఓ.పి.యెస్ నాయకులు, పాల్గొన్నారు.

21-09-25 Samayam_Layout 1 9/21/2025 3:13 AM Page 11



# సూపర్-4లో భారత్‌కు భారీ ముప్పు

ఆసియా కప్ 2025లో భాగంగా మరోసారి భారత్-పాక్ పోరుకు రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ 21న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇరు జట్లు సూపర్-4 తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. గత గ్రూప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించినప్పటికీ.. సూపర్-4లో టీమిండియా అప్రమత్తంగా ఉండటానికి 5 ముఖ్య కారణాలు ఉన్నాయి.పాకిస్థాన్ క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత అంచనాకు అందని జట్టుగా పరిగణిస్తారు. వారు గెలిచే మ్యాచ్‌లను కూడా ఊహించని విధంగా కోల్పోతారు. అదే విధంగా ఓడిపోయే మ్యాచ్‌లను కూడా గెలిచేస్తారు. ఇటీవల కాలంలో ఫామ్ సరిగ్గా లేకపోయినా.. ఒకే మ్యాచ్‌లో జట్టు మొత్తం తమ ఆటతీరును మార్చేసి ప్రమాదకరంగా మారే సత్తా వారికుంది. పాక్ జట్టును తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు.ఏ జట్టు అయినా ఎక్కువ కాలం మంచి ఫామ్ లో ఉన్నప్పుడు.. అప్పుడప్పుడు ఓ చెత్త మ్యాచ్ ఆడే అవకాశం ఉంటుంది. 2023 ప్రపంచ కప్ ఫైనల్లో భారత జట్టుకు ఇదే జరిగింది. టీమిండియా టీ20 ఫార్మాట్లో చాలా కాలంగా అద్భుతంగా రాణిస్తోంది. ఒకవేళ పాకిస్థాన్‌తో జరిగే కీలకమైన మ్యాచ్‌లో ఇలాంటి ప్రదర్శన ఎదురైతే.. అది భారత్‌కు ఇబ్బందికరంగా మారుతుంది. గత 7 మ్యాచ్‌లలో పాకిస్థాన్ పై భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు.పాకిస్థాన్ జట్టుకు దుబాయ్ స్టేడియంలో ఆడిన అనుభవం చాలా ఎక్కువ. ప్రపంచ కప్ చరిత్రలో భారత్ కు పాకిస్థాన్ చేతిలో ఒక్కసారి మాత్రమే ఓటమి ఎదురైంది. అది కూడా దుబాయ్ స్టేడియంలోనే కావడం గమనార్హం. పాకిస్థాన్ ఈ మైదానంలో 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇతర ఏ జట్టు కూడా 15 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. ఈ మైదానంపై ఉన్న అవగాహన వారికి ఒక అదనపు బలంగా పనిచేస్తుంది.గ్రూప్ మ్యాచ్‌లో భారత జట్టు చేతిలో పాకిస్థాన్





అవమానాన్ని ఎదుర్కొంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడం, ఆ తర్వాత ఏకపక్షంగా ఓడిపోవడం, మ్యాచ్ తర్వాత కూడా కరచాలనం చేయకపోవడం వంటి ఘటనలు పాకిస్థాన్ ఆటగాళ్లలో ప్రతీకార జ్వాలలను రగిలించాయి. దీనికి తోడు రిఫరీని తొలగించాలనే వారి డిమాండ్ కూడా తిరస్కరించబడింది. ఐసీసీ కూడా వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇవన్నీ కలిసి పాకిస్థాన్‌కు మరింత కసిని పెంచుతాయి. 2022లో టీ20 ఫార్మాట్లో జరిగిన ఆసియా కప్‌లో కూడా ఇదే యూఏఈలో భారత్ పాకిస్థాన్‌పై గ్రూప్ మ్యాచ్‌లో విజయం సాధించింది. కానీ ఆ తర్వాత సూపర్-4లో పాకిస్థాన్ టీమిండియాను ఓడించింది. ఆ మ్యాచ్ కూడా ఇదే మైదానంలో జరిగింది. అదే చరిత్ర పునరావృతం కాకుండా చూసుకోవడం భారత జట్టుకు చాలా అవసరం. గతంలో ఎదురైన ఓటమిని భారత్ దృష్టిలో పెట్టుకుని మరింత జాగ్రత్తగా ఆడాలి.

## పాకిస్థాన్‌తో మాకు పోటీనే లేదు

### టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మరోసారి పాకిస్థాన్ జట్టు గాలి తీసేసాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా గత ఆదివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తు చేసిన టీమిండియా ఏకపక్ష విజయాన్ని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం పాక్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వకుండా భారత్ తమ నిరసనను తెలియజేసింది.అంతేకాకుండా ఈ విజయాన్ని భారత సాయుధ బలగాలకు అంకితమిస్తున్నట్లు కెప్టెన్ సూర్య ప్రకటించాడు. పహల్గామ్ ఉగ్రదాడి బాధితులకు కూడా అండగా ఉంటామని చెబుతూ వారికి సంఘీభావం తెలియజేశాడు. దేశం కంటే క్రీడాస్ఫూర్తి తమకు ఎక్కువ కాదని స్పష్టం చేశాడు.శుక్రవారం ఒమన్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న సూర్యకుమార్ యాదవ్‌ను పాకిస్థాన్‌తో ఆదివారం(సెప్టెంబర్ 21) జరగనున్న సూపర్ 4 మ్యాచ్ గురించి ప్రశ్నించగా.. తనదైనశైలిలో బదులిచ్చాడు. పాకిస్థాన్‌తో తమకు పోటీనే లేదని, అభిమానులను అలరించే ప్రయత్నం చేస్తామని చెప్పాడు. ఈ మ్యాచ్ గురించి ఎక్కువగా ఆలోచించకుండా హాయిగా నిద్రపోతామని తెలిపాడు.'మేం పోటీ గురించి మాట్లాడుతాం. మీరు ఏ పోటీ గురించి అడుగుతున్నారో నాకు తెలియదు. మైదానంలోకి వెళ్లిన తర్వాత స్టేడియం నిండిపోయిందనే విషయాన్ని గ్రహిస్తాను. నా జట్టులోని ప్రతీ ఒక్కరికి అభిమానులను అలరించే సమయం ఆసన్నమైందని చెబుతాను. చాలా మంది మ్యాచ్ చూడటానికి వచ్చారు. కాబట్టి వారిని మనం అలరించాలి. మనం మంచి క్రికెట్ ఆడుదామంటాను. ఇంతకు మించి ఏ విషయం గురించి ఎక్కువగా ఆలోచించం.'అని సూర్యకుమార్ యాదవ్ పేర్కొన్నాడు.పాకిస్థాన్ మ్యాచ్ నేపథ్యంలో బయటి నుంచి వచ్చే ఒత్తిడిని ఎలా తట్టుకుంటారని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. సూర్య తనదైన శైలిలో బదులిచ్చాడు. మొబైల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి హాయిగా నిద్రపోతే ఎలాంటి ఒత్తిడి ఉండదన్నాడు. అయితే ఇది చెప్పినంత సులువు కాదని తెలిపాడు. 'ఏం చేస్తాం.. గదిలోకి వెళ్లి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పడుకోవాలి. అదే ఉత్తమ మార్గం. కానీ ఇది చెప్పినంత సులువు కాదు. ఎందుకంటే మిమ్మల్ని చాలా మంది స్నేహితులు కలుస్తారు. డిన్నర్ కోసం బయటకు వెళ్తారు. మ్యాచ్‌కు సంబంధించిన విషయాలు మాట్లాడే ఆటగాళ్లు కూడా చుట్టూనే ఉంటారు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.

## ఇర్ఫాన్ పఠాన్, అఫ్రిదీల మధ్య మాటల యుద్ధం





పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ తరచూ కాంట్రవర్సీలతో వార్తల్లో నిలుస్తుంటాడు. కొంతకాలంగా టీమ్ఇండియా మాజీ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్?- అఫ్రిదీకి మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా మరోసారి అఫ్రిదీ అలాంటి కామెంట్సే చేశాడు. గతనెల ఇర్ఫాన్ పఠాన్ ఓ స్పోర్ట్స్ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ పర్యటనలో అఫ్రిదీతో జరిగిన ఓ సంఘటన గురించి చెప్పాడు. అయితే అప్పుడు ఇర్ఫాన్ చెప్పింది అంతా అబద్ధమేనని అఫ్రిదీ విరుచుకుపడ్డాడు. 2006లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సందర్భాన్ని ఇర్ఫాన్ ఆ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నాడు. "మేం 2006లో పాకిస్థాన్? పర్యటనకు వెళ్లాం. అప్పుడు వాళ్లు (పాక్ ప్లేయర్లు) కూడా మాతోనే కరాచీ నుంచి లాహోర్‌కు మా ఫ్లైట్‌లోనే వచ్చారు. నేను నా సీట్‌లో కూర్చొని ఉండగా నా దగ్గరకు అప్పుడే అఫ్రిది వచ్చాడు. నా తలపై చేయి వేసి నిమురుతూ. 'బాబు ఎలా ఉన్నావు?' అన్నాడు. నేను వెంటనే 'నువ్వు ఎప్పుడు నాకు తండ్రి అయ్యావు?' అని ప్రశ్నించాను. అఫ్రిది అన్ని పిల్ల చేష్టలు చేస్తారు. అతడు నాకు మిత్రుడు కూడా కాదు. ఆ తర్వాత కొన్ని అసభ్యకర పదాలు కూడా మాట్లాడాడు. నా పక్కనే అఫ్రిది, అబ్దుల్ రజాక్ సీట్లు ఉన్నాయి"అయితే అప్పుడే రజాక్ అక్కడ దొరికే కొన్ని రకాల ఫుడ్ ఐటమ్స్? గురించి నాకు? చెప్పాడు. వెంటనే నేను 'ఇక్కడ ఎక్కడైనా కుక్క మాంసం దొరుకుతుందా?' అని అడిగాను. దీంతో రజాక్, అఫ్రిది ఇద్దరూ షాక్ అయ్యారు. "హే ఇర్ఫాన్, ఎందుకు అలా అడిగావు?' అని రజాక్ అన్నాడు. 'ఏం లేదు లే. అఫ్రిది చాలా సేపటి నుంచి మొరుగుతూనే ఉన్నాడు. అతడు కుక్క మాంసం తిన్నాడేమో అని' నేను రిప్లై ఇచ్చాను. అంతే నా మాటలకు అఫ్రిది సైలెంట్ అయిపోయాడు. ఆ తర్వాత ఎప్పుడు కూడా అఫ్రిది నాతో మాటల యుద్ధానికి దిగలేదు అని ఇర్ఫాన్" అప్పుడు జరిగిన సంఘటనను ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ వివరించాడు. నెలకింద ఇర్ఫాన్ మాట్లాడిన ఈ మాటలకు అఫ్రిదీ తాజాగా కౌంటర్ ఇచ్చాడు. అతడిపై ఫైర్ అయ్యాడు. ఎవరైనా వ్యక్తి వెనకాల ఏదైనా మాట్లాడడం ఈజీనే, కానీ ఫేస్ టు ఫేస్ మాట్లాడాలని అన్నాడు. అలాగే తనతో సూటిగా మాట్లాడాలని సవాల్ విసిరాడు. "ఏదైనా సూటిగా మాట్లాడేవాళ్లనే నేను ప్రత్యర్థులుగా భావిస్తాను. ఓ వ్యక్తి గురించి అతడి వెనకాల ఎవరైనా ఏదైనా మాట్లాడుతారు. కానీ, నా ముందు సూటిగా మాట్లాడే వాళ్లనే ఎదుర్కొనేందుకు ఇష్టపడతాను. అప్పుడే అది ఆసక్తిగా ఉంటుంది. అలాంటి వాటికి నేను కూడా గట్టిగానే సమాధానం ఇవ్వగలుగుతాను" అని పాక్?? టీవీ ఛానెల్? డిబేట్?లో అఫ్రిదీ వ్యాఖ్యానించాడు. అలాగే తమ మధ్య అలాంటి సంభాషణ ఏదీ జరగలేదని, రజాక్ కూడా ఇర్ఫాన్ చెప్పినదాన్ని ఖండించాడని అఫ్రిదీ చెప్పాడు.

## గాయపడ్డ భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్

ఆసియా కప్ 2025లో ఒమన్‌తో జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్‌లో భారత ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ గాయపడ్డాడు. తలకు బలంగా తగిలి మైదానం మధ్యలో నుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఒమన్ ఇన్నింగ్స్‌లో క్యాచ్ పట్టేందుకు ప్రయత్నిస్తుండగా పటేల్ గాయపడ్డాడు. మిడ్-ఆఫ్ నుంచి పరిగెత్తి శివం దుబే వేసిన బ్యాక్-ఆఫ్-లెంగ్త్ డెలివరీని క్యాచ్ చేయడానికి ప్రయత్నించాడు. అది హమ్మద్ మీర్జా బ్యాట్ అంచుకు తగిలింది.పటేల్ బంతిని అందుకోగలిగాడు. కానీ, క్యాచ్‌ను మిస్ అయ్యాడు. ఎందుకంటే అది అతని చేతుల నుంచి జారిపోయింది. అతను ఆ ప్రయత్నంలో సమతుల్యతను కోల్పోయాడు. తల నేలపై గట్టిగా తగిలింది. ఆ తర్వాత అతను మైదానం నుంచి వెళ్ళిపోయాడు. భారత జట్టు 21 పరుగుల తేడాతో విజయం సాధించిన తర్వాత, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్ పటేల్ గాయం గురించి అప్‌డేట్ అందించాడు. మ్యాచ్ తర్వాత పటేల్ బాగానే ఉన్నట్లు అతను చెప్పాడు.మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో టి దిలీప్ మాట్లాడుతూ- 'నేను ఇప్పుడే అక్షర్‌ని చూశాను, అతను ఇప్పుడు బాగానే ఉన్నాడు. ఆ గాయం గురించి నేను చెప్పగలిగేది అంతే' అని చెప్పుకొచ్చాడు.ప్రస్తుత టోర్నమెంట్‌లో ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్షర్ పటేల్ తొలిసారి బ్యాటింగ్ చేసి 13 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 26 పరుగులు చేశాడు. అతను ఒకే ఒక ఓవర్ వేసి నాలుగు పరుగులు ఇచ్చాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ ఎనిమిది ఓవర్లలో 188 పరుగులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా, ఒమన్ బలమైన సవాలు విసిరింది. కానీ, లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 164 పరుగులు మాత్రమే చేయగలిగింది.ఈ మ్యాచ్‌తో, ఆసియా కప్ 2025 గ్రూప్ దశ ముగిసింది. సూపర్ ఫోర్ మ్యాచ్‌లు శనివారం ప్రారంభమవుతాయి. భారత్ ఆదివారం పాకిస్తాన్‌తో తన మొదటి సూపర్ ఫోర్ మ్యాచ్ ఆడనుంది.




## వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్

భారత పేసర్ అర్షదీప్ సింగ్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. భారత్ తరపున వంద టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన తొలి బౌలర్ గా నిలిచాడు.శుక్రవారం అబుధాబిలో ఒమన్ తో జరిగిన మ్యాచ్ లో తన ఈ ఘనత సాధించాడు. కేవలం 64వ మ్యాచ్ లోనే ఈ మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. అత్యంత వేగవంతంగా ఈ మార్కును చేరుకున్న తొలి పేసర్ గా రికార్డులకెక్కాడు. అతనికంటే ముందు అత్యంత వేగంగా రషీద్ ఖాన్ (ఆఫ్ఘానిస్తాన్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. వీరిద్దరూ స్పిన్నర్లు కావడం విశేషం. ఒమన్ బ్యాటర్ వినాయక్ శుక్లాను ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఔట్ చేసి, ఈ మైలురాయిని అర్షదీప్ చేరుకోవడం విశేషం. నిజానికి ఈ ఏడాది ప్రథమార్థంలోనే 99 వికెట్ల మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. వందో వికెట్ ను చేరడానికి సుదీర్ఘకాలం వెయిట్ చేశాడు. ఫిబ్రవరిలో ముగిసిన ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ తర్వాత భారత్.. మళ్లీ టీ20 మ్యాచ్ లు ఆడకపోవడమే దీనికి కారణం. ఈ సిరీస్ ముగిశాక, ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఆ తర్వాత ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్, ఇంగ్లాండ్ లో భారత పర్యటన తదితర కారణాలతో ఇండియా పొట్టి ఫార్మాట్ లో ఆడలేదు. ఇటీవల ప్రారంభమైన ఆసియాకప్ తోనే తిరిగి పొట్టి ఫార్మాట్ ను భారత్ మొదలు పెట్టింది. అయితే పాకిస్తాన్, యూఏఈలతో జరిగిన మ్యాచ్ లో అర్షదీప్ కు తుదిజట్టులో అవకాశం రాకపోవడంతో, తను ఒమన్ తో మ్యాచ్ వరకు వెయిట్ చేయాల్సి వచ్చింది. నిజానికి వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్ కంటే ముందు ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా లేదా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా చేరతాడని ఒక దశలో అనిపించింది. ఒమన్ తో మ్యాచ్ కు ముందు పాండ్యా ఖాతాలో 95 వికెట్లు ఉండగా, బుమ్రా ఖాతాలో 92 వికెట్లు ఉన్నాయి. అయితే వీరిద్దరూ ఈ ఫార్మాట్లో రెగ్యులర్ గా ఆడుతుండటం, అర్షదీప్ బెంచ్ కే పరిమితం కావడంతో వంద వికెట్ల క్లబ్బులో తను చేరడంపై సందేహాలు నెలకొన్నాయి. ఏదేమైనా ఒమన్ తో మ్యాచ్ లో తను ఈ అనిశ్చితికి తెరదించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఒమన్ పై ఇండియా చెమటోడ్చి నెగ్గింది. అంతకుముందు అబుధాబి వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (45 బంతుల్లో 56, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అనంతరం ఛేజింగ్ లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన ఒమన్.. ఓవర్లన్నీ ఆడి 4 వికెట్లకు 167 పరుగులు మాత్రమే చేసి, ఓడిపోయింది.

## పాండ్యా వండర్‌ఫుల్ క్యాచ్



ఆసియా కప్ 2025లో టీమిండియా వరుసగా మూడో విజయం సాధించింది. పసికూన ఒమన్‌పై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ విపరీతమైన ప్రయోగాలు చేయడంతో కాస్త ఉత్కంఠభరిత పోరుగా మారింది. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లో అందరికి ప్రాక్టీస్ లభించేలా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లాన్ చేశాడు. మొదట తాను బ్యాటింగ్ కు రాకుండా ఇతర బ్యాట్స్‌మెన్లకు అవకాశం ఇవ్వగా.. ఆ తరువాత బౌలింగ్‌లో ఏకంగా ఎనిమిది మందితో బౌలింగ్ చేయించాడు. ఒమన్ ఈ మ్యాచ్‌లో ఓడిపోయినా.. అందరీ హృదయాలను గెలుచుకుంది. బౌలింగ్‌లో భారత్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేసి.. బ్యాటింగ్‌లోనూ మెరుగ్గా ఆడింది. టీమిండియా బౌలర్లకు పెద్దగా వికెట్లు ఇవ్వలేదు. ఇద్దరు బ్యాట్స్‌మెన్లు అర్ధసెంచరీలతో మెరిశారు. ఒకదశలో ఒమన్ సంచలనం సృష్టించేలా కనిపించింది. అయితే హార్దిక్ పాండ్యా అద్భుతమైన క్యాచ్ పట్టడంతో మ్యాచ్ టర్న్ అయింది. 188 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒమన్ ఓపెనర్లు శుభారంభం అందించారు. కెప్టెన్ జతీందర్ సింగ్ (32), అమీర్ కలీమ్ తొలి వికెట్‌కు 56 పరుగులు జోడించారు. కలీమ్ 46 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 64 పరుగులు చేశాడు. వన్ డౌన్ బ్యాట్స్‌మెన్ హమ్మద్ మీర్జా (51) కూడా భారత బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. ఇక చివర్లో కాస్త హైడ్రామా నెలకొనగా.. పాండ్యా మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఒమన్ జట్టుకు 14 బంతుల్లో 40 పరుగులు అవసరం కాగా.. కలీమ్ దూకుడు మీదున్నాడు. హర్షిత్ రాణా వేసిన బంతిని భారీ షాట్ ఆడాడు. బౌండరీ లైన్ వద్ద హార్దిక్ పాండ్యా చాలా దూరం పరిగెత్తి గాలిలో ఒంటిచెత్తో సూపర్ అందుకున్నాడు. ఈ క్యాచ్‌తో ఒమన్ గెలుపు ఆశలు ఆవిరి అయ్యాయి. మ్యాచ్ పూర్తిగా భారత్ చేతుల్లోకి వచ్చేసింది. పాండ్యా అందుకున్న క్యాచ్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇక టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ కేవలం 15 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 38 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ 5 పరుగులకే ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్ కు వచ్చిన సంజు సామ్సన్.. అంది వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 56 పరుగులు చేశాడు. పాండ్యా (1) రనౌట్ అవ్వగా.. అక్షర్ పటేల్ (26), తిలక్ వర్మ (29) రాణించారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ కు దిగలేదు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్, జితెన్ రామానంది, ఆమిర్ కలీం తలా రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు సంజూ శాంసన్‌కు దక్కింది. ఈ విజయంతో భారత్ టేబుల్ టాపర్‌గా సూపర్-4లో ప్రవేశించింది. ఆదివారం పాకిస్థాన్‌తో తలపడనుంది.

21-09-25 Samayam_Layout 1 9/21/2025 3:13 AM Page 12








# ఆస్కార్ రేసులో పలు తెలుగు చిత్రాలు

ప్రపంచ వ్యాప్తంగా ఆస్కార్ అవార్డులకు ఉండే క్రేజ్ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సినిమా రంగం, కళా రంగంలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఆస్కార్ తాకాలనే కోరిక ఉంటారు. కానీ ఆస్కార్ దక్కడం అంటే మామూలు విషయం కాదు. ఇక మన దేశం నుంచి ప్రతీ ఏడాది ఆస్కార్ కోసం చాలానే చిత్రాలు పోటీ- పడుతుంటాయి. కానీ అది అంత సులభం కాదు. అయితే.. ఆస్కార్ రేసులో తెలుగు చిత్రాలు పోటీ-పడనున్నాయి. తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి సంక్రాంతికి వస్తున్నాం, కన్నప్ప, పుష్ప 2, గాంధీ తాత చెట్టు-, కుబేర సినిమాలు ఆస్కార్‌కి ఎంపికయ్యాయి. 2025 ఆస్కార్ అవార్డులకు భారత్ తరపున అధికారిక నామినేషన్ పొందాయి. ఇప్పటికే ఈ చిత్రాలు భారీ రికార్డులు సాధించాయి. ఎఫ్ 2,ఎఫ్ 3 వంటి సూపర్ హిట్స్ తర్వాత విక్టరీ వెంకటేశ్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. పక్కా ఫ్యామిలీ ఎంటర్ -టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. వెంకటేశ్, ఐశ్వర్య, మీనాక్షిల నటనతో పాటు- బుల్లిరాజు కామెడీ ఈ సినిమాకు హైలెట్ గా నిలిచింది. దీంతో సంక్రాంతికి వస్తున్నాం సినిమా రూ. 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అల్లు అర్జున్ హీరోగా భారీ అంచనాలతో రూపొందించిన పుష్ప సెకండ్ పార్ట్ సినిమా గత ఏడాది డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. పుష్ప ది రూల్ పేరుతో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. పుష్ప ది రైజ్ రిలీజ్ అయినప్పుడే సెకండ్ పార్ట్ పుష్ప ది రూల్ ఉంటుందని ప్రకటించారు. అలా ప్రకటించిన దాదాపు మూడేళ్ల తర్వాత ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ సినిమా మంచి టాక్ తెచ్చుకోవడమే కాదు కలెక్షన్స్ కూడా ఒక రేంజ్ లో తెచ్చుకుంది. అయితే సినిమా రిలీజ్ అయిన నెల తరువాత మరో 20 నిమిషాల నిడివి పెంచుతూ సినిమా యూనిట్ మరొక వర్షన్ రీలోడేడ్ అంటూ రిలీజ్ చేసింది. ఇది ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది.


# ఓజీలో పవర్‌ఫుల్ రోల్‌లో శ్రియారెడ్డి


టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా ఓజీ. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హాష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీలో శ్రియారెడ్డి వన్ ఆఫ్ ది కీ రోల్ పోషిస్తుండగా.. డైరెక్టర్ సుజిత్ ఈ భామ కోసం ఎలాంటి పాత్రను రెడీ చేశాడోనని ఇప్పటికే మూవీ లవర్స్ తెగ చర్చించుకుంటున్నారు. అభిమానుల క్యూరియాసిటీ-కి తెరదించుతూ శ్రియా రెడ్డి రోల్‌పై క్లారిటీ- ఇచ్చేశారు మేకర్స్. తాజాగా ఓజీ నుంచి శ్రియా రెడ్డి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను షేర్ చేశారు. ఓజీలో ఈ బ్యూటీ- గీత పాత్రలో కనిపించనుండగా.. చీరకట్టు-లో ఉన్న శ్రియారెడ్డి కోపంతో తుపాకి ఎక్కుపెట్టడం చూడొచ్చు. ఇంతకీ గీత తుపాకి ఎవరిపైకి ఎక్కుపెట్టిందనేది సస్పెన్స్ నెలకొంది. ఈ విషయంపై క్లారిటీ- రావాలంటే మరో 5 రోజుల దాకా వెయిట్ చేయాల్సిందే.ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూ ఇస్తున్నాడు. ఇటీవలే ఓజీ నుంచి అర్జున్ దాస్ క్యారెక్టర్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు మేకర్స్. బాక్సింగ్ ప్రిపరేషన్‌లో ఉన్న అర్జున్ దాస్ ఇం-టె-న్స్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు- పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## గ్లామర్ తో కట్టిపడేస్తున్న దిశాపటాని..

దిశా పటానీ.. నటనతోనే కాదు గ్లామర్ తో కూడా కట్టిపడేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. పూరీ జగన్నాథ్ హీరోగా మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన లోఫర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను తొలిసారి పలకరించింది. మొదటి సినిమాతోనే తన అమాయకత్వంతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ చిన్నది. ఇందులో తన నటనతో అబ్బురపరిచిన ఈమె.. ఆ తర్వాత హిందీలో పలు ప్రాజెక్టులలో అవకాశాలు అందుకొని అక్కడ సత్తా చాటుతూ దూసుకుపోతోంది. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో 'స్త్రీ 2' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఊహించని కలెక్షన్స్ ను సొంతం చేసుకుంది. అంతేకాదు ఈ సినిమా కలెక్షన్స్ తో అటు బాలీవుడ్ పరిశ్రమ కూడా ఊపిరి పీల్చుకుంది అనడంలో సందేహం లేదు. లేడీ ఓరియెంటెడ్ మూవీగా వచ్చి సంచలనం సృష్టించి.. తన ఖాతాలో ఒక బ్లాక్ బాస్టర్ విజయాన్ని వేసుకున్న దిశాపటానీ ఇప్పుడు 'స్త్రీ 3' అనే మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. అలా ఒకవైపు తన సినిమా షూటింగ్లో బిజీగా ఉంటూనే.. మరొకవైపు ఇలా అభిమానులను ఆకట్టుకుంటూ మరింత వైరల్ గా మారింది అని చెప్పవచ్చు. తాజాగా అభిమానులను ఆకట్టుకోవడానికి వైట్ కలర్ ఫ్రాక్ ధరించి అందాలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. ముఖ్యంగా ఎద అందాలను చూపిస్తూ.. కొంటె చూపులతో కుర్రకారును మాయ చేస్తోంది. అంతేకాదు ఈ ఫోటోలకు ఆమె ఇచ్చిన ఫోజులు కూడా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి అనడంలో సందేహం లేదు. అంతలా తన గ్లామర్ తో కట్టిపడేస్తోంది దిశా పటానీ.





# దసరా కల్లా నేషనల్ క్రష్ ఎంట్రీ పై క్లారిటీ!

బాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీ %-%క్రిష్%-% నుంచి 'క్రిష్ 4'కి సన్నాహకాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈసారి హృతిక్ రోషన్ నటించడంతో పాటు దర్శకత్వ బాధ్యతలు కూడా తీసుకుంటున్నారు. దీంతో సినిమా మరింత ప్రతిష్టాత్మ కంగా మారింది. హృతిక్ మేకింగ్..టేకింగ్ ఎలా ఉంటుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి ప్రతీ పని హృతిక్ దగ్గరుండి చూసుకుంటున్నాడు. స్క్రిప్ట్ సిద్దం చేయడం దగ్గర నుంచి ఇతర ప్రీ ప్రొడక్షన్ పనులన్ని తన కను సన్నలోనే జరుగుతున్నాయి. ఈ విషయంలో డాడ్ రాకేష్ రోషన్ నిర్మాతగా వెనుకుండి తాను తనయుడికి అందించాల్సినవన్నీ అందించడమే. తనయుడు కెప్టెన్ అవుతోన్న చిత్రం కావడంతో తండ్రి కూడా అంతే సంతోషంగా ఉన్నారు. తనయుడిగా నటనకే పరిమితమవ్వకుండా డాడీ బాధ్యతలు కూడా హృతిక్ తీసుకోవడంతో తనయుడిని చూసి మురిసిపోతున్నారు. ఈ నేపథ్యంలో సినిమా గురించి ప్రపంచమే గొప్ప గా మాట్లాడుకునే స్థాయిలో ఉండాలంటే? తన నిర్మాణ సంస్థతో పాటు భారీ నిర్మాణ సంస్థలు కూడా సినిమాలో భాగం అవ్వొచ్చు అంటూ పబ్లిక్ గా ప్రకటించారు. దీంతో పెద్ద పెద్ద కార్పోరేట్ సంస్థలు కూడా రంగంలోకి దిగుతున్నాయి. బాలీవుడ్ సంస్థలకు పోటీగా పెట్టుబడి పెట్టడానికి రెడీ అవుతున్నాయి. ఈ సినిమాలో హీరోయిన్ గా నేషనల్ క్రష్ రష్మికా మందన్నా నటిస్తోందని ప్రచారం కొన్ని రోజులుగా వైరల్ అవుతోన్న నసంగతి తెలిసిందే. బాలీవుడ్ లో ఎంతో మంది హీరోయిన్లు ఉన్నా రష్మికని ఏరికోరి మరీ తీసుకుంటు న్నారే ప్రచారం ఠారెత్తిపోతుంది. పాన్ ఇండియాలో అమ్మడికి ఉన్న ఇమేజ్ కారణంగానే ఇంత పెద్ద ప్రాజెక్ట్ లో భాతగమవుతుందనే వార్త దావానాలా వ్యాపించింది. మరి ఇందులో నిజమెంత? అంటే ఇప్పటికే నిర్మాణ వర్గాలు ఆమెని అప్రోచ్ అవ్వడం...సానుకూలంగా స్పందించడం జరిగిందని వస్తోంది అన్నది వాస్తవమే.



# దీపిక తాజా కామెంట్స్

## కల్కి గురించేనని ..నెట్టింట వైరల్

ప్రస్తుతం ఇండస్ట్రీల్రో హాట్ టాపిక్‌గా మారిన దీపిక.. తన తాజా పోస్ట్‌తో మరోసారి వైరల్‌గా మారారు. భారీ ప్రాజెక్ట్ 'కల్కి 2' నుంచి ఆమెను తొలగించడంపై రకరకాల కామెంట్స్ వినిపిస్తోన్న నేపథ్యంలో నటి తాజాగా ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు షారుక్ ఖాన్‌తో కలిసి ఆమె ఆరో సినిమా చేయడం గురించి ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా షారుక్ తనకు నేర్పిన పాఠం గురించి ప్రస్తావించారు. అయితే ఆమె పరోక్షంగా 'కల్కి 2' గురించే మాట్లాడారని సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటున్నారు. 18 ఏళ్ల క్రితం 'ఓం శాంతి ఓం' సినిమా చేస్తున్నప్పుడు నాకు షారుక్ కొన్ని పాఠాలు నేర్పారు. సినిమాతో మనం ఏం నేర్చుకున్నాం.. అందులో ఎవరితో చేస్తున్నామనే విషయాలే.. సినిమా విజయం కంటే ప్రాధాన్యమైన అంశాలని చెప్పారు. నేను ఆ మాటలనే పూర్తిగా నమ్ముతాను. అప్పటినుంచి నేను తీసుకునే ప్రతి నిర్ణయం వెనక ఆ పాఠాన్నే అమలుచేస్తున్నానని తెలిపారు. ఇక తాను షారుక్‌తో ఆరో సినిమాలో నటిస్తున్నట్లు- చెప్పారు. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్‌గా మారాయి. షారుక్, దీపికల కాంబో 'కింగ్' సినిమా తెరకెక్కుతోంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో ఇది రానుంది. ఇక 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్‌లో దీపిక నటించడం లేదంటూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ దీనిపై పరోక్షంగా పోస్ట్ పెట్టారు. జరిగిన దాన్ని ఎవరూ మార్చలేరు. కానీ, తర్వాత ఏం జరగాలో మీరు ఎంచుకోవచ్చని రాసుకొచ్చారు. ఈ వ్యవహారంపై దీపిక ఎలా స్పందిస్తారా అని అందరూ అనుకున్నారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**